



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 10-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 52 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### పట్టణ మావోలు ఏసీ గదుల్లో ఉంటూ

# ఆదివాసీలను నాశనం చేస్తున్నారు : మోదీ



## అర్బన్ మావోలపై నిప్పులు చెరిగిన మోదీ

రాయ్‌పూర్: మావోయిస్టులను బూచీగా చూపుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఓవైపు పట్టణ మావోయిస్టులను కాపాడుతూనే మరోవైపు రాష్ట్రానికి మావోయిస్టుల నుంచి విముక్తి కల్పిస్తామంటూ ఆ పార్టీ చెప్పడం హాస్యాస్పదం అని దుయ్యబట్టారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగ్దల్‌పూర్‌లో శుక్రవారం (నవంబర్ 9) ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీపై విమర్శల వర్షం కురిపించారు.

పట్టణ మావోయిస్టులు ఏసీ గదుల్లో నివసిస్తారు. ఖరీదైన కార్లలో తిరుగుతారు. వారి పిల్లలను విదేశాల్లో చదివిస్తారు. అలాంటి వారు రిమోట్ కంట్రోల్‌తో మన నిరుపేద ఆదివాసీల జీవితాలను శాసిస్తున్నారు. వారి జీవనాన్ని నాశనం చేస్తున్నారు. అలాంటి పట్టణ మావోయిస్టులకు కాంగ్రెస్ ఎందుకు మద్దతిస్తోంది?

తరువాయి 2లో..

## దేశ వ్యాప్తంగా

# 50 కేంద్రాలలో గీతం ప్రవేశ పరీక్ష

- ఏప్రియల్ 10 నుంచి ఏప్రియల్ 22 వరకు ప్రవేశ పరీక్షలు
- ర్యాంక్‌లు ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయి
- ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు
- మొదటి పది ర్యాంకర్లకు ఉచిత విద్యా




విశాఖ సిటీ : కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ నుంచి 'ఎ' కేటగిరి విశ్వవిద్యాలయంగా గుర్తింపుతో పాటు భారతదేశ అత్యున్నత విద్యా ప్రమాణాల సంస్థ 'నాక్' ఎ+ గ్రేడును, ఈ ఏడాది యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి) నుంచి గ్రేడెడ్ '1' స్వయం ప్రతిపత్తి (అటానమస్) హెూదాను పొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఆర్కిటెక్చర్ (బి.ఆర్క్,ఎమ్.ఆర్క్ )కోర్సులలో ప్రవేశానికి గాను నవంబరులో ప్రవేశ ప్రకటన జారీ చేయనుందని వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, వెల్లడించారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన అఖిలభారత స్థాయి గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్)-2019 వివరాలను తెలియజేశారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్ లతో పాటు బెంగళూరు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ఎమ్.టెక్), 19ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు,రెండేళ్ల ఎమ్.ఆర్క్ కోర్సులకు గ్యాట్-2019 ప్రవేశ పరీక్షను

తరువాయి 2లో..

# 11న ఏపీ మంత్రివర్గ విస్తరణ

- ముస్లిం మైనారిటీ వర్గాలకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం
- సీఎంతో కలిపి మొత్తం 26 మంది వరకు మంత్రులుగా ఉండే అవకాశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 11న మంత్రివర్గాన్ని విస్తరించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు సమాచారం. ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాలకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. గతేడాది ఏప్రిల్‌లో మంత్రివర్గ విస్తరణ జరిగింది. నిబంధనల ప్రకారం సీఎంతో కలిపి మొత్తం 26 మంది వరకు మంత్రులుగా ఉండే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం 24 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఎప్పటి నుంచో

తరువాయి 2లో..

## కాంగ్రెస్‌కు మాజీ మంత్రి గుడ్‌బై



### జనసేనలోకి చేరే అవకాశం !

విశాఖపట్నం : కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు గుడ్‌బై చెప్పారు. ప్రస్తుతం ఆయన విశాఖ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. మూడున్నర దశాబ్దాల పాటు సేవలందించే అవకాశం కల్పించిన పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి తన రాజీనామా లేఖ పంపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గాల్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా బాలరాజు పనిచేశారు.

తన 25వ ఏట మండల స్థాయి నేతగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన.. కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. బాలరాజు తదుపరి కార్యాచరణ ఏమిటో ఇంకా ప్రకటించలేదు. ఆయన రాజీనామాకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఏపీ పోలీసులకు వాంగ్మూలం ఎందుకివ్వలేదు?

## జగన్ తరపు న్యాయవాదిని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడిపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా హైకోర్టు జగన్ తరపు న్యాయవాదిపై ప్రశ్నల వర్షం కురిపించింది. దాడి జరిగిన తర్వాత పోలీసులకు వాంగ్మూలం ఇవ్వకుండా వెంటనే విమానంలో హైదరాబాద్ ఎందుకు వచ్చారు, ఏపీ పోలీసుల విచారణకు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించింది. గాయంతో హైదరాబాద్ ఎందుకు రావాల్సి వచ్చిందో చెప్పాలని ఆదేశించింది. దీనిపై జగన్ తరపు న్యాయవాది స్పందిస్తూ.. ఏపీ పోలీసుల వ్యవహార శైలి నమ్మశక్యంగా లేదని.. అందుకే జగన్

తరువాయి 2లో..

## డీఎంకే అధినేత స్టాలిన్‌తో చంద్రబాబు భేటీ



చెన్నై: డీఎంకే అధినేత స్టాలిన్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో బీజేపీయేతర కూటమి ఏర్పాటుపై స్టాలిన్‌తో చంద్రబాబు చర్చించారు. సమావేశంలో డీఎంకే నేతలు కనిమొళి, టీఆర్ బాలు పాల్గొన్నారు. అనంతరం స్టాలిన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాల హక్కులను మోదీ సర్కార్ కాలరాస్తోందని ఆరోపించారు. మతవాద బీజేపీతో గద్దె దించేందుకే చర్చలు జరుపుతున్నామని, ఇప్పటికే రాహుల్‌ను చంద్రబాబు కలిశారని

తరువాయి 2లో..

### హరీశ్, రేవంత్‌లకు

## ఈసీ నోటీసులు

### వంటేరు, రేవూరిలకు కూడా..

హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికల వేళ ప్రచారంలో దూసుకుపోతున్న అధికార, ప్రతిపక్షపార్టీల నాయకులు పరస్పర మాటల యుద్ధంతో రాజకీయాలను వేడెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకరిపై మరొకరు వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలాన్ని ఉపయోగించడంపై వచ్చిన ఫిర్యాదులతో ఈసీ కన్నెర్ర జేసింది. ఈ మేరకు మంత్రి హరీశ్‌రావు, కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి, తెదేపా

తరువాయి 2లో..

# సంతృప్తికర స్థాయిలో అర్హులందరికీ శాశ్వత గృహాలు

- ఈ మధ్యనే జిల్లాకు 38 వేల ఎన్టీఆర్ గృహాలు కేటాయింపు
- మంజూరు చేసిన గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి
- 2000 లోపు జనాభా ఉన్న గ్రామాల్లో ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు
- గ్రామాల్లో స్థలాలు అందుబాటులో ఉంటే అనుమతి లేకుండానే గ్రామ పంచాయతీ
- భవనాలు, అంగన్వాడి భవనాలు నిర్మించుకోవచ్చు



### కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం : శత శాతం సంతృప్తికర స్థాయిలో అర్హులందరికీ శాశ్వత గృహాలు మంజూరు చేస్తున్నామని, అర్హులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమాం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎలమంచిలి మండలం కొత్త లి గ్రామంలో నిర్వహించిన గ్రామదర్శిని కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద ఈ మధ్యనే జిల్లాకు 38 వేల ఎన్టీఆర్ గృహాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. గతంలో గృహానికి 150000 మంజూరు చేస్తే ప్రస్తుతం రెండు

తరువాయి 2లో..









మొదటి పేజీ తరువాయి

## ఆదివాసీలను నాశనం చేస్తున్నారు : మోదీ

పైగా.. మావోలను రక్షిస్తూనే, రాష్ట్రంలో మావోలు లేకుండా చేస్తామని చెబుతోంది. ఇలాంటి పార్టీకి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలి అని మోదీ అన్నారు.

బడుగు, బలహీన వర్గాలు, దళితులను కాంగ్రెస్ పార్టీ మనుషులుగా ఎప్పుడూ చూడలేదని, వారిని ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుంటోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉందని, కానీ ఛత్తీస్‌గఢ్ అభివృద్ధిపై ఎన్నడూ దృష్టిపెట్టలేదని విమర్శించారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మా పార్టీ నినాదం. కులం, మతం పేరుతో మేం ఎవరిపైనా వివక్ష చూపలేదు. ఛత్తీస్‌గఢ్‌ను త్వరలోనే సంపన్న రాష్ట్రంగా మారుస్తాం. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతంలోనూ అభివృద్ధి చేసి చూపిస్తాం అని మోదీ అన్నారు.

**ఆ కుట్ర ఉదంతం వెలుగులోకి వచ్చిన నాటి నుంచే..**

మోదీపై హత్యకు మావోలు కుట్ర పన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చిన నాటి నుంచి వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. పుణే పోలీసులు దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో దాడులు చేసి పలువురు మావోయిస్టు సానుభూతిపరులను అరెస్టు చేశారు. వీరిలో వరవరరావు, సుధా భరద్వాజ్, గౌతమ్ నవ్‌లేఖ, అరుణ్ ఫెరైరా, వెర్నన్ గోన్సాల్వ్‌స్ ఉన్నారు. వీరి అరెస్టుకు నిరసనగా ప్రజా సంఘాలు ఆందోళన నిర్వహించాయి. వీరికి కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు మద్దతిచ్చాయి.

మహారాష్ట్రలోని భీమా-కొరెగాంలో జనవరి 1న జరిగిన హింసకు సంబంధించి దళిత నేత సుధీర్ ధార్వాలే, న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, మహేశ్ రౌత్, షోమా సేన్, పౌర హక్కుల నేత రోనా విల్సన్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరికి మావోయిస్టులతో సంబంధాలున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు విచారణలోనే మోదీ హత్య కుట్ర బయటపడింది. రోనా విల్సన్ నివాసంలో లభించిన లేఖలో మోదీ హత్యకు కుట్ర విషయం ఉంది. కామ్రేడ్ ప్రకాష్ అనే వ్యక్తికి ఆర్ అనే పేరుతో వచ్చిన లేఖను విల్సన్ ఇంట్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2017 ఏప్రిల్ 18న రాసిన లేఖ అది. ప్రధాని రోడ్ షోలు నిర్వహించే సమయంలో ఆయణ్ని హత్య చేయాలనేది కుట్రగా పోలీసులు తెలిపారు.

**వేడెక్కిన ప్రచారం.. ఒకే రోజు ఇద్దరు నేతలు**

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ, కాంగ్రెస్ ప్రచారాలతో హోరెత్తిస్తున్నాయి. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ స్వయంగా రంగంలోకి దిగి ప్రచారాలు చేపట్టారు. ఒకే రోజు వీరిద్దరూ రాష్ట్రంలో పర్యటిస్తూ పరస్పరం విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 90 నియోజకవర్గాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. సోమవారం (నవంబరు 12) జరిగే పోలింగ్‌లో 18 అసెంబ్లీ స్థానాలకు, నవంబరు 20న జరిగే పోలింగ్లో 72 స్థానాలకు ఎన్నికలు ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 11న ఫలితాలు వెలువడుతాయి.

## డీఎంకే అధినేత స్టాలిన్‌తో చంద్రబాబు భేటీ

తెలిపారు. వివిధ పార్టీల నేతలను చంద్రబాబు కలవడం.. ఆహ్వానించే పరిణామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రయత్నాలకు పూర్తిగా సహకరిస్తామని, ఢిల్లీ లేదా మరో నగరంలో అందరం కలుస్తామని స్టాలిన్ తెలిపారు.

**డీఎంకే అధినేత స్టాలిన్‌తో చంద్రబాబు భేటీ**

డీఎంకే అధినేత స్టాలిన్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో బీజేపీయేతర కూటమి ఏర్పాటుపై స్టాలిన్‌తో చంద్రబాబు చర్చించారు. సమావేశంలో డీఎంకే నేతలు కనిమొళి, టీఆర్ బాలు పాల్గొన్నారు. చంద్రబాబు వెంట ఎంపీలు సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర వెళ్లారు. గురువారం మాజీ ప్రధాని దేవెగౌడ, కర్నాటక సీఎం కుమారస్వామితో చంద్రబాబు కలిసిన విషయం తెలిసిందే. చంద్రబాబుకు దేవెగౌడ, కుమారస్వామి స్వాగతం పలికారు. చంద్రబాబు వెంట మంత్రులు యనమల రామకృష్ణుడు, కాల్వ శ్రీనివాసులు, టీటీడీపీ నేత ఎల్.రమణ బెంగళూరు వెళ్లారు.

బీజేపీయేతర పార్టీలన్నింటినీ ఒకే తాటిపైకి తెస్తూ... జాతీయ స్థాయిలో మహా కూటమి ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. చంద్రబాబు సారథ్యంలో పార్టీలను ఒక్కటి చేసే ప్రక్రియ మరో దశకు చేరుకుంది. దేశాన్ని కాపాడండి... ప్రజాస్వామ్యాన్ని రక్షించండి (సేవ్ ది నేషన్... సేవ్ ది డెమోక్రసీ) నినాదంతో ఈ వేదిక రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర స్థాయిలో తమ మధ్య ఉన్న విభేదాలు, గతంలోని వైరుధ్యాలను మరచిపోయి కలిసిపనిచేయాలని ఆయా పార్టీలు నిర్ణయించాయి.

## దేశ వ్యాప్తంగా
# 50 కేంద్రాలలో గీతం ప్రవేశ పరీక్ష



అఖిల భారత స్థాయిలో దేశంలోని 50 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు.

ఈ ఏడాది కొత్తగా విశాఖపట్నంలో క్యాంపస్‌లో సి-డాక్ సహకారంతో ఎమ్.టెక్‌లో ఎలక్ట్రానిక్స్ డిజైన్ అండ్ టెక్నాలజి కోర్సును ప్రారంబిస్తున్నామని వైస్-ఛాన్సలర్ తెలిపారు.

ఈ కోర్సులలో ప్రవేశాలకు గ్యాట్-2019 రాయవలసి ఉంటుందన్నారు. గ్యాట్-2019 ప్రవేశ పరీక్షకు సంభదించిన ధరఖాస్తులు దేశ వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని వైస్-ఛాన్సలర్ పేర్కొన్నారు. గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో www.gitam.edu ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. పూర్తి చేసిన ధరఖాస్తులను 2019వ సంవత్సరం మార్చి 30వ తేది లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రియల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్ లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

ఏప్రియల్ 10వ తేది నుంచి 22వ తేది వరకు ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ విధానంలో గత 11 సంవత్సరాలుగా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న ఘనత గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానిదేనని తెలిపారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన నాలుగు రోజులలో అంటే ఎప్రియల్ 26 వ తేదిన ఫలితాలను వెల్లడిస్తామని వైస్-చాన్సలర్ తెలిపారు.

**గ్యాట్-2019 పరీక్షా విధానం:**

రెండు గంటల కాలవ్యవది గల గ్యాట్ -2019 ప్రవేశ పరీక్షలో మొత్తం 100 ఆబ్జెక్టివ్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు గుర్తించవలసి ఉంటుందని, గణితంలో 40 ప్రశ్నలు, భౌతిక శాస్త్రంలో 30 ప్రశ్నలు, రసాయనిక శాస్త్రంలో 30 ప్రశ్నలు ఉంటాయని, ప్రతి ప్రశ్నకు 4 మార్కులు ఉంటాయని వైస్-చాన్సలర్ తెలిపారు.ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కు తీసి వేయబడుతుందని తెలిపారు.దీనికి సంబంధించిన సిలబస్ కోసం గీతం వెబ్ సైట్‌ను పరిశీలించాల్సిందిగా ఆయన సూచించారు.

గీతం ప్రవేశపరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లోనూ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆన్‌లైన్ విధానంలో 2019 మే నెల రెండవ వారంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

**ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు:**

ఈ ఏడాది నుంచి ప్రతిభగల విద్యార్థులను పెద్దఎత్తున ప్రోత్సహించడానికి రూ.20 కోట్ల రూపాయల మేరకు విద్యార్థులకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రకటించారు.

గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,101 నుంచి 500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు వెల్లడించారు. జేఈఈ మెయిన్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో మొదటి 250 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 251 నుంచి 2500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,2501 నుంచి 6000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు వెల్లడించారు. ఏపి ఎంసెట్, తెలంగాణ ఎంసెట్ ప్రవేశ పరీక్షలలో మొదటి 50 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 51 నుంచి 500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,501 నుంచి 2000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు వెల్లడించారు. కర్ణాటక విద్యార్థులకు 25 శాతం సీట్లు బెంగళూరు కేంపస్‌లో కెసెట్, కామెడ్‌కె లలో కనబరిచిన ప్రతిభ ఆదారంగా భర్తీ చేస్తామన్నారు.

గీతం ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులలో ప్రతిభ గలవారిని మొదటి సెమిస్టర్ మార్కుల ఆధారంగా ఎంపిక చేసి వారికి మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తామని, ఎమ్‌టెక్ చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం స్కాలర్‌షిప్‌లను, రెండవ సంవత్సరం టీచింగ్ అసిస్టెంట్‌షిప్ లను ప్రతిభ ఆధారంగా అందజేస్తామన్నారు. బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ విద్యార్థులకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నట్లు వైస్-ఛాన్సలర్ తెలిపారు.

గీతం విశ్వవిద్యాలయంలో 2018 విద్యా సంవత్సరానికి గాను జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో ప్రముఖ ఐటి కంపెనీలో ప్రాంగణ నియామకాలలో మొత్తం 2200 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వైస్-ఛాన్సలర్ ప్రకటించారు.

విలేకరుల సమావేశంలో ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ మోహన్, అడ్మిషన్ల విభాగం డిప్యూటి డైరక్టర్ డాక్టర్ వెంకటరమణ, సహాయ అసిస్టెంట్ డైరక్టర్లు జగదీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



భీమునిపట్నం : భీమిలి ఉత్సవాలలో భాగంగా స్థానిక వుడా మినీ స్టేడియం లో భీమిలి నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ ను భీమిలి జోనల్ కమీషనర్ పి. దుర్గా ప్రసాద్ ప్రారంభించారు.

ఈ పోటీలు మూడు రోజులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తం 18 జట్లు పాల్గున్నాయని శుక్రవారం ఒక్కరోజు ఆరు మ్యాచ్ లు నిర్వహించారు. శనివారం సెమి ఫైనల్స్ ఆదివారం ఫైనల్స్ నిర్వహిస్తామని భీమిలి ఉత్సవాల క్రికెట్ ఆర్గనైజింగ్ నిర్వాహకులు గిడుతూరి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భీమిలి ఎ,బి,సి నుంచి పది జట్లు, నియోజకవర్గం నుండి ఎనిమిది జట్లు మొత్తం 18 జట్లు పాల్గొన్నాయని చెప్పారు. విన్నర్స్ కి రూ.10,000,రన్నర్స్ కి రూ.5000 ఇవ్వనున్నట్లు గిడుతూరి శ్రీనివాసరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పలనరసింహరాజు,వుడా కార్యదర్శి శ్రీనివాస్, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, టీడీపీ నాయకులు పెంటపిల్లి యోగీశ్వర్రావు, వెటరన్ క్రికెట్ ఆటగాళ్లు పాడుగు గణేష్ ,అడిదం అంజనీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో భారీగా చేరికలు



అనకాపల్లి : జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో కశింకోట మండలానికి చెందిన యువకులు భారీ సంఖ్యలో జనసేన పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా సీతారాం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఎవరు ఎలాంటి బెదిరింపులకు భయపడాల్సాన అవసరం లేదని చెప్పారు. ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, దాడి బుజ్జి, పాము పైడిరాజు, మళ్ల రాజా, సురేష్త రంగా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం



అనకాపల్లి : అభివృద్దే లక్ష్యంగా తెలుగు దేశంపార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అన్నారు.

నగరదర్శిని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయరామరాజుపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. లక్ష్మీదేవిపేట, విజయరామరాజుపేట, అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని 5 వార్డుల ప్రజలకు అనుగుణంగా కళ్యాణ మండపం ఈ ప్రాంతంలో నిర్మించడం జరిగిందన్నారు. అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందులో కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే, సమస్యలు తమ దృష్టికి తీసుకురావలన్నారు. శిథిలావస్థలో ఉన్న, అన్ని రోడ్లను బాగుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసీ జోనల్ కమీషన్ రాము, తెలుగు దేశంపార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, దాడి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న యువ సినీనటుడు శర్వానంద్



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం నాడు యువ వర్ధమాన నటుడు శర్వానంద్ దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం ఆలయంలోనికి స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు అయన గోత్రనామములతో అర్చనలు చేయగా అనంతరం కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా బేడామండపంలో వైదికులు ఆశీర్వచనం పలుకగా ఆలయ సూపర్డెంట్ రాజేంద్రగారు స్వామివారి చిత్రపటం ప్రసాదం హీరోకి అందజేశారు ఆయనరాకను తెలుసుకున్న భక్తులు ఆయనతో సెల్ఫీలకు పోటీపడ్డారు.

## ఎన్టీఆర్ గృహాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ గణబాబు

కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిది అశ్వనిపాలెం వద్ద 2,50,000 రూపాయల సబ్సిడీతో నిర్మాణం పూర్తి చేసిన ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ గృహలను పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గణబాబు శుక్రవారం ఉదయం ప్రారంబించారు. వార్డు పరిది లో 154 ఇల్లు నిర్మించడం జరిగిందని ఇప్పటికే పూర్తయిన 100 గృహలను లబ్ది దారులకు అందజేయడం జరిగిందన్నారు. ఇల్లు లేనివారి ఇల్లు కల్పించే లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాధరావు, వార్డు నాయకులు పెంటకోట అజయ్ బాబు, కార్తీక్ కుట్టా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముందుజాగ్రత్తలతోనే స్వైన్‌ఫ్లూ నివారణ

ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం : రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ వైరస్ తీవ్ర రూపం దాల్చుతోందని, ముందుజాగ్రత్తలతోనే దీనిని నివారించవచ్చునని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం కోటవద్ద ఆయుష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వైన్‌ఫ్లూ ఉచిత హోమియో మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి సోకిన వారికి దగ్గు, అలసట, జీర్ణకోశ సంబంధిత సమస్యలు, వాంతులు, విరోచనాలు వంటివి ఉంటాయన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించాలని, వారి సలహా మేరకు చికిత్స తీసుకోవాలని సూచించారు. కరచాలనం ద్వారా అధికశాతం ఈ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. గర్భిణీలు స్వైన్‌ఫ్లూ వ్యాక్సిన్ తీసుకుంటేనే పుట్టబోయే శిశువులు సురక్షితంగా ఉంటారన్నారు. శీతాకాలంలో ఈ వ్యాధి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈవ్యాధి నుంచి రక్షణకోసం పలు ముందుజాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

## 11న ఏపీ మంత్రివర్గ విస్తరణ

ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను భర్తీ చేయాలని భావిస్తున్నారు. గతంలో ముస్లిం, మైనార్టీలకు చోటు కల్పిస్తామని చెప్పిన సీఎం.. ఆ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేదు. దీంతో ఈ రెండు స్థానాలను భర్తీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ముస్లిం మైనారిటీల్లో రాయలసీమకు చెందిన నేతకే ఇస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఫరూక్‌కే మెరుగైన అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఎస్టీల విషయానికి వస్తే.. పోలవరం ఎమ్మెల్యే, అలాగే ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి ఉన్నారు. అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ఇటీవల మావోయిస్టుల చేతిలో దారుణ హత్యకు గురైన వేళ ఆయన తనయుడు శ్రవణ్‌ని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

## హరీశ్, రేవంత్‌లకు ఈసీ నోటీసులు

నేత రేవూరి ప్రకాశ్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. వారిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా నోటీసులు జారీ చేసినట్టు ఎన్నికల ప్రధాన అధికారి రజత్‌కుమార్ తెలిపారు. ఈ నోటీసులకు 48గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

## ఏపీ పోలీసులకు వాంగ్మూలం ఎందుకివ్వలేదు?

వారికి వాంగ్మూలం ఇవ్వలేదని స్పష్టం చేశారు. జగన్‌పై దాడి కేసును రాష్ట్రానికి సంబంధం లేని సంస్థతో విచారణ జరిపించేలా ఆదేశించాలని కోరారు. అనంతరం ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో జగన్ పోలీసులకు సహకరించడం లేదని హైకోర్టు దృష్టి తీసుకొచ్చారు. దీంతో ఎందుకు సహకరించడం లేదని జగన్ తరపు న్యాయవాదిని హైకోర్టు నిలదీసింది. అసలు గాయంతో విమానంలో ప్రయాణించవచ్చా? లేదా? అన్న దానిపై వివరాలు తెలుసుకుని తమకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వ తరపు న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను సీల్డ్ కవరులో ఉంచి సమర్పించాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది.

## నిరర్థక ఆస్తులపై గీతంలో

# జాతీయ సదస్సు ప్రారంభం



సాగర్‌నగర్ : బ్యాంకింగ్ రంగంలో పెరిగిపోతున్న నిరర్థక ఆస్తుల కారణంగా ఎదురవుతున్న సమస్యలు,సవాళ్ళ పై ('నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్స్ డిస్లోస్ లేదా డిస్పెన్స్ ప్రాబ్స్, ప్రాసెస్ అండ్ ప్రొగ్రెస్') అనే అశంపై జాతీయ సదస్సునుగీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆద్వర్యంలో ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ కె.ఎస్.సుధాకరరావు ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు.

ఇండియన్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియ నిభందనలు, బ్యాంకింగ్ రంగంలో మోసాలు, దేశంలోని నిరర్థక ఆస్తుల ప్రస్తుత పరిస్థితి, రుణాల చెల్లింపు ఎగవేత వంటి అంశాల పై చర్చించారు.ఈ సందర్భంగా కె.ఎస్.సుధాకర్ మాట్లాడుతూ నాన్ -పెర్ఫార్మింగ్ ఆస్తులను నియంత్రచడానికి భారతీయ బ్యాంక్ అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.తాజాగా రీకాపిటలైజేషన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక మద్దతను తీసుకోని ఏకైక బ్యాంక్ ఇండియన్ బ్యాంక్. విద్యార్థి నిర్దేశించిన సమయంలోపు విద్యారుణాన్ని తిరిగి చెల్లించాలని విద్యార్థులకు సూచించారు, లేకపోతే ఇది నాన్-పెర్ఫార్మింగ్ అసెట్ అని ప్రకటించ బడుతుందని,మరియు భవిష్యత్‌లో వారు ఏరుణాన్ని పొందలేరు అని తెలిపారు.కార్యక్రమంలో గౌరవ అతిధిగా కనాకియా స్పేస్ రియాలిటి సంస్థ బ్యాంకింగ్ విభాగం జనరల్ మేనేజర్ కమల్ మిట్టల్ మాట్లాడుతూ రియిల్ ఎస్టేట్, మరియు నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తుల సమస్యలు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా , సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎమ్.ఎస్.వి.ప్రసాద్, కె.రాంబాబు, డాక్టర్ జి.వి.సత్యశేఖర్, ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాద రావు, టి.గీతామాధురి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సావనీర్ బుక్‌ను ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ కె.ఎస్.సుధాకరరావు రిలేజ్ చేసారు.

## నగరంలో అమృత్ పథకం క్రింద

# యుజిడి, వాటర్ సప్లయి కనెక్షన్లు

**- త్రాగునీరు అందుబాటులో ఉండి సరఫరాలో ఇబ్బందిలేకుండా చూడండి**
**- ఉదయం పూట త్రాగునీటి సరఫరాలో లోపం లేకుండా నిర్వహించండి**
**- నీటి సరఫరాలో లోపం ఉంటే తక్షణం తనదృష్టికి తీసుకురావాలి - కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : జివియంసి పరిధిలో అమృత్ పథకం క్రింద యుజిడి, త్రాగునీటి కనెక్షన్లు అందజేయాలని కమిషనర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఆయన యుజిడి కనెక్షన్లు, త్రాగునీటి పైపు కనెక్షన్లు గురించి ఇంజనీరింగ్ అధికారులు, జోనల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రాగునీరు అందుబాటులో ఉండి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఉదయం పూట త్రాగునీటి సరఫరాలో లోపం లేకుండా నిర్వహిం చాలని ఆదేశించారు. నీటిసరఫరా సమయాలను ప్రజలకు తెలియ జెప్పాలని సూచించారు. ఏమైనా లోపాలుంటే తన దృష్టికి తేవా లని పేర్కొన్నారు. వచ్చే వేసవి దృష్ట్యా అవసరమైన మర మ్మత్తులకు, ఇబ్బందులను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అమృత్ పథకం క్రింద 30 వేల యుజిడి కనెక్షన్లు ఉచితంగా వేయాలని కోరగా ఇప్పటి వరకు 6 వేల కనెక్షన్లు వేసినట్లు యస్.ఇ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీటి కనెక్షన్, యుజిడి కనెక్షన్ అందరి లక్ష్యం కావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వార్డుల వారీగా, జోన్ల వారీగా సమీక్షించారు.సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గా ప్రసాద్, డిసిఆర్ సోమన్నారాయణ, యస్.ఇలు పల్లంరాజు, వినయ్ కుమార్, సలహదారు జగన్‌మోహన్, ఇ.ఇలు రాజరావు, కెశవరెడ్డి, మహేష్, రామ్మోహన్, జోనల్ కమిషనర్లు సన్యాసిరావు, పి.నల్లనయ్య, చిట్టిబాబు, రమణమూర్తి, చక్రధరరావు, సత్య నారాయణ, రాము, దుర్గాప్రసాద్, అందరు డి.ఇలు, ఏ.ఇ లు తదితరులు పాల్గొన్నారు.



**ఆరిలోవ ప్రాంతంలో హెల్త్ సిటీ గా మరియు ముడసర్లోవ పార్క్ ఎన్నో విశేషాలు గల ఆరిలోవ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ సమస్య తో ప్రజలు అనారోగ్య పరిస్థితు లు ఎదుర్కొంటున్నారు. నిరంతరం సిటీ లో ఉన్న చెత్త డంపింగ్ తరలించడంతో ఈరోజు తూర్పు నియజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ గారు మరియు 1,23 వార్డ్ నాయకులు డంపింగ్ యార్డ్ తరలించాలని నినాదాలు చేశారు. వెంటనే తగు చర్యలు చేపట్టి వెంటనె డంపింగ్ మూసివేయాలని కోరారు. త్వరలో ఎలాంటి చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తు కార్యాచరణ చేపట్టి డంపింగ్ యార్డ్ మూసివేసే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...**

## శ్రీ సింహాద్రి అప్పన్న నృసింహాదీక్షలు డిసెంబర్ 3 న ప్రారంభం



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి (సింహాద్రి అప్పన్న) వారి నృసింహా దీక్షలు కార్తీక బహుళ ఏకాదశి సోమవారం డిసెంబరు 3 వ తేదీన 40 రోజుల మండల దీక్షలు ప్రారంభం కానున్నాయి .అలాగే 32 రోజుల నృసింహాదీక్షలు మార్గశిర శుద్ధ పంచమి బుధవారం డిసెంబరు 12 న ప్రారంభం కానున్నాయి .దీక్ష చేపట్టిన దీక్షాపరులుకు పుష్య శుద్ధ పంచమి ఆదివారం జనవరి 13 న మహాపూర్ణాహుతి తో దీక్ష ముగియనుంది

కావున దీక్ష తీసుకుందామనుకొనే భక్తులు 40 రోజులు దీక్షకి డిసెంబరు 3 న సింహగిరిపై ఆలయ రాజగోపురంకు ఎదురుగా ఉన్న నృసింహమండపంలో ఆలయ వైదిక సిబ్బంది మాల స్వీకరించు వారికి మాలధారణ చేసేదురు దీక్ష ముగింపు ఆలయ ఉత్తర రాజగోపురం ఎదురుగా శ్రీ స్వామివారి కల్యాణమండపం వద్ద మహాపూర్ణాహుతి శాంతి కళ్యాణం జరిపించబడును అని కనుక దీక్షచేపట్టేవారు దేవస్థానం సూచనలు మేరకు దీక్ష చేపట్టి స్వామి కరుణా కటాక్షాలకు పాత్రులు కాగలరని అధికారులు కోరారు.

## గ్రామాల అభివృద్ధికి అందరి సహకారం అవసరం



గొలుగొండ : గ్రామాల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. మండలంలో ఏటిగైరంపేట గ్రామంలో శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ డిపోలను పనితీరును పరిశీలించారు. అనంతరం తడి పొడి చెత్త సేకరణకు అవసరమైన ప్లాస్టిక్ బుట్టలును గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సువర్ణ రాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు, ఎంపిటిసి నల్లబెల్లి సత్యవతి, పలువురు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామదర్శిని ద్వారా సమస్యలు పరిష్కరించుకోండి

### ఎంపిపి సన్యాసిదేముడు

నాతవరం : ప్రభుత్వం చేపడుతున్న గ్రామదర్శిని కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు చెప్పారు. శుక్రవారం ఎంబి.పట్నం పంచాయతీ శరభవరంలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కనకరావు, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావులు కలిసి అంగన్వాడీ, రేషన్ షాపులను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించుకోవడానికి గ్రామదర్శిని చక్కని వేదిక అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ అమృతకుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రన్నభీమా పరిహారం పంపిణీ

భీమునిపట్నం : తగరపువలస డివిజన్ 10వ వార్డు సత్యనారాయణ పేటలో మృతి చెందిన కొమనపల్లి చంద్రరావు భార్య దేవికి చంద్రన్నభీమా పరిహారం రూ.1,95,000 తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పల రమేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్నభీమా పేదలకు ఆపదలో ఆదుకునేదనే అని అన్నారు.

# 120 కేజీల గంజాయి పట్టివేత

నర్సీపట్నం : నర్సీపట్నం ఎక్సైజ్ మొబైల్ పార్టీ శుక్రవార నీలంపేట జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా 120 కేజీల గంజాయి పట్టుబడింది. ఎక్సైజ్ మొబైల్ పార్టీ ఎస్సై ఎ సింహాద్రి తెలిపిన వివరాల ప్రకారం నీలంపేట కూడలి వద్ద నర్సీపట్నం ఎక్సైజ్ మొబైల్ పార్టీ వాటటహనాలు తనిఖీ చేస్తుండగా చింతపల్లి వైపు నుండి వస్తున్న మినీ బస్సులో తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 120 కేజీల గంజాయి పట్టుబడింహ గంజాయిని, కర్ణాటకకు చెందిన ఇద్దరు వ్యక్తులను నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు.

గంజాయి విలువ సుమారుగా రూ.5లక్షలు వుంటుందన్నారు.

ఈ తనిఖీలలో హెచ్‌సి ఎం. శ్రీనివాస్, వి.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. .

## గ్రామదర్శినితో సమస్యల పరిష్కారం




నర్సీపట్నం : గ్రామదర్శిని కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శుక్రవారం 23వ వార్డులో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను తెలియజేయాలని కోరారు. దీంతో వార్డు ప్రజలు పలు సమస్యలను వ్యక్తపరిచారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. అనంతరం సిసి రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, వార్డు కౌన్సిలర్ బండారు జయమాధురి, కార్య కర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రావికమతం జూనియర్ కళాశాల మంజూరు చేయాలి



రావికమతం : మండల కేంద్రం రావికమతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చోడవరం నియోజకవర్గ జనసేన నాయకులు పివిఎస్‌ఎన్.రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఒక్క దీక్ష నిరాహారదీక్ష చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రావికమతం పరిసర ఎర్రవాయి ప్రాంతాల ప్రజలకు రావికమతమే ముఖ్య కూడలిగా ఉందన్నారు. చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తానన్న హామీతోనే గత రెండు పర్యాయాలు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు. సుమారు 10 ఏళ్ల కావస్తున్నా ఆయన వాగ్ధానం కార్యరూపం దాల్చడం లేదన్నారు. ఇక్కడ కాలేజి లేకపోవడంతో ఇటు కొత్తకోట అటు వడ్డాది, లేక చోడవరం వెళ్లాల్సి వస్తుందన్నారు. అక్కడ సీట్లు ఖాళీ లేకపోతే ప్రైవేటు కాలేజిలపై ఆధార పడాల్సి వస్తుందన్నారు. ప్రతీ మండల కేంద్రంలోను తప్పనిసరిగా కళాశాల ఉండాలన్న నిబంధన ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్య దోరణి వల్ల ఇక్కడ కళాశాలకు నోచుకోలేదన్నారు. కళాశాల ఏర్పాటు చేసేంత వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావికమతం పరిసర ప్రాంతాల ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలి


## నగర కాంగ్రెస్ నాయకులు



విశాఖపట్నం: ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలి అని నగర కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. నోట్లు రద్దు చేసి రెండేళ్లు పూర్తి అయినా కూడా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడకపోవడంతో ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకుల ప్రధాన కార్యాలయాల వద్ద జరిగిన ధర్నాలో భాగంగా శుక్రవారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాత జైలు రోడ్డు వద్ద ఉన్న ఎస్‌బీఐ ప్రధాన శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు నల్లధనాన్ని వెళికి తీస్తానని ప్రగల్బాలు పలికిన నరేంద్రమోదీ మాటలను దేశ ప్రజలు నమ్మి అధికారం అప్పగిస్తే నల్ల ధనాన్ని బయటపెట్టలేకపోయారు గాని, నోట్లు రద్దు చేసి సామాన్య ప్రజల నడ్డి విరిచేశారని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలోనే ఈ రోజు వరకు ఏ ప్రధాని చేయనటువంటి దుశ్చర్యకు పాల్పడి అపప్రదను మూటగట్టుకున్నారని అన్నారు. దేశ ప్రజల మనోభావాలను ఇప్పటికైనా తెలుసుకుని మసలుకోవాలని లేకపోతే తక్షణమే రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కె గోపాల్‌రెడ్డి, నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం రోడ్డు 100 అడుగుల విస్తరణ

### ఆనందంలో తమ్ముళ్లు



అచ్యుతాపురం : అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డు 100 అడుగుల విస్తరణ తో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతల మనిషి అని నిరూపించుకున్నారని జడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు అన్నారు .శుక్రవారం అచ్యుతా పురం నాలుగురోడ్ల కూడలిలో తమ్ముళ్లు స్వీట్లు పంచుకున్నారు .ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జనపరెడ్డి నరసింగరావు ,కూనిశెట్టి రమణ అదిక సంఖ్యలో టిడిపి నాయుకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ట్రంప్‌నకు చెక్

అమెరికాలో కాంగ్రెస్ (ఉభయ సభలు)కు జరిగిన ఎన్నికల్లో- అధ్యక్షుడు ట్రంప్ సెనేట్ (ఎగు వ సభ)లో పట్టు కాపాడుకోగలిగినా, ప్రతిపక్షమైన డెమొక్రాటిక్ పార్టీ ప్రతినిధుల సభ (దిగువ సభ)లో మెజార్టీ సాధించడం విశేషం. 2010 తర్వాత డెమొక్రాటిక్ పార్టీ ప్రతినిధుల సభలో మెజార్టీ సాధించడం ఇదే మొదటిసారి. అమెరికాలో కార్యనిర్వాహక అధ్యక్షుడే శక్తిమంతుడు కనుక రెండేండ్లకు ఒకసారి జరిగే ఉభయ సభల ఎన్నికలపై అంత ఆసక్తి ఉండదు. కానీ ఈ సారి పోలింగ్ శాతం బాగా పెరిగిందంటే, ట్రంప్ అనుకూల, వ్యతిరేకశక్తులుగా అమెరికా సమాజం ఎంతగా చీలిపోయిందో అర్థమవుతున్నది. అల్ప సంఖ్యాకవర్గాలు, మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొన్నారు. ప్రతినిధుల సభలో కూడా గతంలో పోలిస్తే ఎక్కువగా ప్రవేశించడం గమనార్హం. అమెరికాలో ఏ పార్టీ అధికారానికి వచ్చినా మౌలికమైన మార్పులు ఉండవు. అయినప్పటికీ, ట్రంప్ సామాజిక, ఆర్థిక రంగాల్లో అనుసరిస్తున్న విధానాలు అత్యంత వివాదాస్పదమైనవి. ప్రజాస్వామ్య, లౌకిక స్ఫూర్తికి విరుద్ధమైనవి. అమెరికా సమాజం ఇంతకాలం ఒంట పట్టించుకున్న విలువలకు భిన్నమైనవి. ఈ నేపథ్యంలో రెండేండ్ల ట్రంప్ పాలనకు ఈ ఎన్నికలు ప్రజాభిప్రాయ సేకరణగా ప్రచారమైంది. ఇంతకాలం ఉభయ సభలో రిపబ్లికన్ పార్టీకి ఆధిక్యం ఉన్నందువల్ల ట్రంప్‌కు పెద్దగా ఎదురులేదు. కానీ ఇప్పుడు డెమొక్రాటిక్ పార్టీ ఆధిక్యం గల ప్రతినిధు ల సభ అదుపు (చెక్) ఉంటుంది. ఇంతకాలం ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు ఉద్వేగభరితంగా సాగేవి. కానీ ఇప్పుడు డెమొక్రాట్స్ పట్టు సాధించినందు వల్ల ట్రంప్ వ్యతిరేక పక్షాలకు తమ నిరసనలకు శాసనసభ వేదికగా లభించింది. అధ్యక్షుడి ఒంటెద్దు పోకడను నిరోధించడానికి అమెరికా రాజ్యాంగంలో ఏర్పరిచిన నియంత్రణ ప్రతినిధుల సభ ద్వారా ఆచరణ సాధ్యమవుతుంది.

అమెరికా సమాజం ఎంతగా చీలిపోయిందంటే, ట్రంప్‌ను వ్యతిరేకించేవారు, ప్రతినిధు ల సభలో వెంటనే అధ్యక్షుడి అభిశంసన ప్రక్రి య ప్రారంభిచాలని కోరుకుంటున్నారు. రెండు సభలపై పూర్తి పట్టు ఉంటే తప్ప ట్రంప్‌ను తొలిగించడం సాధ్యం కాదు. డెమొక్రాటిక్ పార్టీ నాయకత్వం కూడా ఇప్పటికిప్పుడు ట్రంప్‌తో గొడవకు దిగాలనుకోవడం లేదు. అమెరికాలో అధ్యక్షుడికి, శాసనసభలకు మధ్య ఏకాభిప్రా యం లేకపోతే పరిపాలన స్తంభించిపోతుంది. తెగేదానుక లాగడాన్ని ప్రజలు ఆమోదించరు. అందువల్ల ట్రంప్ ప్రగతి నిరోధక విధానాలను అడ్డుకుంటూనే, సాధారణాంశాల్లో సహకరించాలని డెమొక్రాటిక్ పార్టీ నాయకత్వం భావిస్తున్నది. ట్రంప్ విధానాలు అత్యంత విధ్వంసకరంగా ఉన్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించే చట్టాలను నిర్వీర్యం చేశాడు. మహిళల హక్కుల ను గౌరవించడం లేదు. అల్ప సంఖ్యాకవర్గాల పట్ల వ్యతిరేక ధోరణి ఉన్నది. కార్పొరేట్ సంస్థల అధినేతలతో చట్టసభల సభ్యులు అంటకాగడం ఎక్కువైంది. పారిశ్రామిక వర్గాలకు రాయితీలు, అధికార యంత్రాంగంలో అవినీతి పెరుగడంపై విమర్శలున్నాయి. ఈ విపరీత పోకడలకు అడ్డుకట్టవేయాలని డెమొక్రాటిక్ పార్టీ భావిస్తున్నది. ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్‌పై వ్యక్తిగత దూషణలు చేయకుండా తమ విధానాలనే ప్రజల ముందుపెట్టింది. అయితే ట్రంప్ ప్రభుత్వ అక్రమాలు, కుంభకోణాలపై దర్యాప్తు జరుపడానికి, అడుగడుగునా వెంటాడటానికి ప్రత్యర్థులు సిద్ధంగా ఉన్నారు. ట్రంప్ కూడా మారిన పరిస్థితుల్లో రాజీ ధోరణికి వస్తారా అనేది ఆసక్తిదాయకం. ప్రతినిధుల సభకు దేశవ్యాప్తంగా గల 435 నియోజకవర్గాల నుంచి ప్రతినిధులు ఎన్నికవుతారు. కానీ సెనేట్‌లో ఉండే వంద సీట్లలో రెండేండ్లకు ఒకసారి మూడోవంతు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

చిన్నదైనా, పెద్దదైనా ప్రతి రాష్ట్రానికి రెండు స్థానాలుంటాయి. అందువల్ల సెనేట్‌తో పోలిస్తే సూక్ష్మస్థాయిలో ప్రజాభిప్రాయం వ్యక్తమయ్యేది ప్రతినిధుల సభ ద్వారానే. అందువల్ల ట్రంప్‌కు రెండేండ్ల కింద ఉన్నంత ఆదరణ ఇప్పుడు లేదనవచ్చు. అయితే ట్రంప్ మెజార్టీవాదాన్ని లేవనెత్తి సమాజంలో చీలిక ద్వారా తన స్థానాన్ని కాపాడుకోవాలనుకుంటున్నాడు. ఒక విశ్లేషకుడి అభిప్రాయం ప్రకారం- ట్రంప్ గెలువలేదు. కానీ ఆయన చాలామంది కోరుకుంటున్నంతగా ఓటమి చెందలేదు. ట్రంప్ విధానాలకు రెండేండ్ల కింద ఉన్నంత మద్దతు లేకపోవచ్చు. కానీ ఆయన ప్రవచిస్తున్న తిరోగమన భావజాలానికి ప్రజాదరణ ఇంకా ఉన్నది. ఒక్క అమెరికాలోనే కాదు, యూరప్‌లో, ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో జాతీయత పేర ప్రజాస్వామ్య వ్యతిరేక ఉన్మాద శక్తులు తలెత్తుతున్నాయి.

# పోలీసులపై లగడపాటి ఆగ్రహం

**- వారెంట్ లేకుండా తన స్నేహితుడి ఇంట్లో అర్థరాత్రి సోదాలు ఎలా చేస్తారంటూ నిలదీత**

**- ఐజీ నాగిరెడ్డి దురుద్దేశంతోనే వేధిస్తున్నారని ఆరోపణలు**



హైదరాబాద్: ఎటువంటి వారెంట్ లేకుండా తన స్నేహితుడు జీపీ రెడ్డి నివాసంలో సోదాలు ఎలా చేస్తారంటూ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి 10 గంటల సమయం దాటాక జూబ్లీహిల్స్‌లోని రోడ్ నంబర్ 65లో నివాసముంటున్న ప్రముఖ వ్యాపారవేత్త జీపీ రెడ్డి ఇంట్లో తనిఖీలు చేసేందుకు వెస్ట్‌జోన్ డీసీపీ ఏఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చారు. సమాచారం అందుకున్న లగడపాటి వెంటనే అక్కడికి చేరుకుని ఏ ఆధారాలతో వచ్చారని పోలీసులను నిలదీశారు. లోనికి వచ్చేందుకు వీలు లేదంటూ వారిని అడ్డుకున్నారు. తనిఖీలకు వచ్చిన ఎస్ఐలు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎస్ఐ ఫోన్‌లో మాట్లాడుతుండగానే ఆ ఫోన్ తీసుకున్న లగడపాటి ఉన్నతాధికారితో ఆవేశంగా మాట్లాడారు. ఈ కేసు సివిల్ వ్యవహారం, ఐజీ నాగిరెడ్డి ఒత్తిడితో అర్థరాత్రి ఇంటిపైకి ఎలా వస్తారు. జీపీ రెడ్డి నాలుగేళ్ల నుంచి ఇదే ఇంట్లో ఉంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికలు వచ్చిన కారణంగా మిమ్మల్ని ఎవరూ బదిలీ చేయలేరన్న ధీమాతో ఏమైనా చేయొచ్చని అనుకుంటున్నారా? జీపీ రెడ్డి పోలీస్‌స్టేషన్‌కు ఎన్ని సార్లు వచ్చారో మీకు తెలీదా? పోలీసులకు, జైళ్లకు, అరెస్టులకు భయపడి జీవించే అవసరం మాకు లేదు. నాకు చట్టాలు బాగా తెలుసు. పోలీసులకు ఎవరిపైన అయినా కేసులు పెట్టే అధికారం ఉంది. కానీ మీకున్న విస్తృత అధికారాలు ఉపయోగించి ఎవరినైనా అరెస్ట్ చేయాలనుకుంటే కుదరదు అంటూ లగడపాటి తీవ్రంగా హెచ్చరించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 12లో ఐపీఎస్ అధికారికి చెందిన భూమికి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించారని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో జీపీ రెడ్డిపై గతంలో కేసు నమోదైంది. ఈ కేసు విషయమై జీపీ రెడ్డి ఇప్పటికే 20సార్లు పోలీసు విచారణకు వెళ్లారని.. అయినా ఆయన్ని వేధిస్తూనే ఉన్నారని లగడపాటి మీడియాతో అన్నారు. ఈ వ్యవహారాన్ని ఐజీ నాగిరెడ్డితో సెటిల్ చేసుకోవాలని పోలీసులు తన స్నేహితుడిని వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ సోదాల వెనుక ఐజీ నాగిరెడ్డి, వెస్ట్‌జోన్ డీసీపీ శ్రీనివాస్ ప్రమేయం ఉందని ఆరోపించారు. దీనిపై గవర్నర్, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.



*ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత సరిపల్లి రంగరాజు 71 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రేమ సమాజం లో చిన్నారులు ,వృద్ధులు సమక్షంలో రంగరాజు కుటుంబ సభ్యులు ప్రేమ సమాజం లో ఉన్నవారికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు .చిన్నారుల సమక్షంలో భారీ కేక్ను కట్ చేసి స్వర్గీయ రంగరాజుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన భార్య విమలాదేవి, కుమార్తె ఉమామహేశ్వరి, మనుమరాలు అమృత, మనుమడు అనీష్ వర్మ, మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ మరియు ఆయన కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.*

# బాబు జాబు ఏది?

విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అరకొర ఉపాధ్యాయ ఉద్యోగాల ప్రకటనకు వ్యతిరేకంగా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు శుక్రవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా ఏయూలో వున్న సెంట్రల్ లైబ్రరీ నుండి ఉపాధ్యాయ అభ్యర్థులు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత చదువు మాని రోడ్డు రోడ్డు మీద పడి ధర్నాలు చేసి ఏయూ మెయిన్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అక్కడ ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీలో నిరుద్యోగ నాయకులు సూర్యనారాయణ, చందు, మహేష్, వాసు, అమర్ తదితరులు పాల్గొన్నారు.



బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విశాఖ జిల్లాలో గత నాలుగు రోజుల నుండి ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యాన శుక్రవారం ఎంవీపీ కాలనీలో గల జనరేషన్ యువ వీధి బాలల ఆశ్రమానికి దుప్పట్లు, టవల్స్, సబ్బులు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సీఆర్‌పిఎఫ్

## కవి సమయం

### స్వార్థపరులు ప్రజలకు మంచి చేయరు

స్వార్థం అనేది మనిషికి ఉండే దుర్గుణాలలో ఒకటి. స్వార్థం వీడితే మనిషి మనస్సు దైవత్వంతో నిండిపోతుంది. అయితే నేడు అందరిలోనూ స్వార్థం ఎక్కువైపోయింది. దేశాన్ని నడిపించే నాయకులు, అధికారులు స్వార్థంతో దేశప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. నాయకులు, అధికారులు స్వార్థచింతన మానితే మనదేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. తమ వారికి మాత్రమే మేలు జరిగే పథకాలను ప్రవేశపెడుతున్నారు. తమకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అవి ఏమీ లేదు. అంతా దొంగలే. ఖరీదయిన ఖద్దరు దొంగలు కాబట్టి మనం నాయకులను ఎన్నుకొనేటప్పుడు మంచి వ్యక్తిత్వం, సేవా దృక్పథం ఉన్నవారిని ఎన్నుకోవాలి. అప్పుడు మనకు మేలు కలుగుతుంది. రాజకీయ నాయకులు తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తే అధికారులు కూడా సక్రమంగా పనిచేస్తారు. కానీ నేటి నాయకులు ఎన్నికలలో విపరీతంగా ధనాన్ని ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక దానికి పదిరెట్లు ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారు. ప్రజలు కూడా నోట్లకి ఓట్లను అమ్ముకుంటున్నారు. స్వార్థపరులగు రాజకీయ నాయకుల గురించి ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'క్రూరమృగము నడవి గూల్చ వేటయగును
క్రూరు నూర గూల్చ నేరమగును
స్వార్థపరులు చేయు చట్టము లిట్లుండు
త్రిపురనేని వాణి తెలుగుబాణి'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

మాసం : కార్తీక; తిథి : తదియ రా.9.45; జ్యేష్ఠ రా.10.31; వర్జ్యం లేదు | శనివారం 10-11-2018

**మేషం** : స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుం బీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్యూలలో శ్రద్ధ వహిం చండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాట పడవలసి వస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కానవస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.



షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు దంపతులు కలుసుకుని ఆశీస్సులు గైకొన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ తెలంగాణాలో మళ్ళీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రి కావాలని ఆశీర్వదించమని శ్రీస్వామివారిని కోరామని తెలిపారు.

# మహిళా సాధికారిత దిశగా విశాఖ దక్షిణం

**- టీడీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు**
**- జగనన్నతోనే మహిళా సాధికారిత సాధ్యం**
**- బూత్ లెవెల్‌లో మహిళా ప్రతినిధుల ఎంపిక జరగాలి**
**- దక్షిణ నియోజకవర్గంలో అన్ని వార్డుల మహిళా అధ్యక్షులతో డాక్టర్ పి.వి.ఆర్, డాక్టర్ కళావతి ముఖాముఖి**



విశాఖసిటీ : మహిళా సాధికారతే పరమావధిగా భావించి ఆ దిశగా దూసుకుపోతున్న విశాఖ వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గంలో మహిళలు పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషి మరువలేనిదని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పైడి కళావతి తెలియజేశారు. శుక్రవారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్ని వార్డుల మహిళా అధ్యక్షులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, డాక్టర్ కళావతులు మాట్లాడుతూ యాంత్రిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో పోటీ పడుతూ దూసుకుపోతున్నారని, రాజకీయ రంగంలోకూడా మహిళల పాత్ర ముఖ్యమైనదని వారు అన్నారు. ముఖ్యంగా వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీకి మహిళలే అండదండలుగా నిలుస్తున్నారని, వారి సేవలు ఎనలేనివని అన్నారు. ప్రస్తుత టీడీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని గత కొన్ని సంవత్సరాల నుండి స్వయంగా ప్రజాప్రతినిధులే ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం పలుచోట్ల మహిళలపై అత్యాచారాలు, గృహహింస లాంటివి చూస్తునే వున్నామని అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తూ ప్రత్యేకించి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఉద్దేశ్యంతో వారిని ప్రోత్సహిస్తూ అనేక మహిళా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజశేఖరరెడ్డిదేనిని వారు అన్నారు. మళ్ళీ రాజన్న రాజ్యం వచ్చి మహిళాభ్యుదయం రావాలంటే జగనన్నతోనే సాధ్యమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మహిళలు పార్టీని అభివృద్ధిపథంలో నడిపించాలని, బూత్ లెవెల్‌లో మహిళా ప్రతినిధులను ఎంపిక చేయాలని వారు అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే మహిళలు నుండి విశేషమైన స్పందన లభిస్తుందని, రాజన్న బిడ్డ జగనన్న నేతృత్వంలో పనిచేసేందుకు పలువురు మహిళలు ముందుకు వస్తున్నారని ఈ దిశగా వారికి తగిన సహాయ సహకారాలు సమన్వయకర్తలుగా మేమందిస్తామని వారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గరికిన గౌరితో పాటు అన్ని వార్డుల మహిళాధ్యక్షురాలు పాల్గొన్నారు.




# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి-ఆరోగ్యవంతమైన జీవనం సాగించండి

- 18, 17 వార్డులలో పర్యటించి పలు సూచనలు
- చినవాల్తేర్ తమిళవీధి, రెల్లివీధి, నేతాజీవీధిలో పం
- రోడ్ మార్జిన్స్‌లో చెత్త లేకుండా పరిశుభ్ర పరచండి
- డ్రెయిన్లలో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలి
- శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి
- తడి - పొడి చెత్తను వేరువేరుగా కార్మికులకు అందజేయండి
- కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రెండవజోన్‌కు చెందిన 18, 17 వార్డులలో శుక్రవారం ఆయన పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు డ్రెయిన్లలో చెత్త వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చెత్త వేయడం వలన మురుగు ప్రవహించకుండా దోమల ఉత్పత్తికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు తడి-పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని కోరారు. ప్రతి పారిశుధ్య కార్మికుడు 350 గృహా లను కవర్‌చేసి తడి-పొడి చెత్త సేకరించాలని సూచించారు. రోడ్ మార్జిన్స్‌లో చెత్త లేకుండా చూడాలని, ఓపెన్ పోగులు లేకుండా చూడాలని కోరారు. డ్రెయిన్లలో చెత్త పేరుకు పోయి ఉండడం గమనించి సక్రమంగా డ్రెయిన్ క్లీనింగ్ నిర్వహించాలని ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు పారిశుధ్యాన్ని అంకితభావంతో, ప్రజలకు ఉపయోగకరంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించేలా వ్యవ హరించేవారికి జరిమాన విధించాలని ఆదేశించారు.త్రాగునీటిసరఫరా సక్రమంగా నిర్వర్తించడం లేదని మహిళలు ఫిర్యాదు చేయగా క్రమ బద్ధీకరించాలని పేర్కొన్నారు. ఒక వారం రోజుల్లో నీటిసరఫరా సక్రమంగా సమయాలను పాటించేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

చిన వాల్తేర్, తమిళవీధి, రెల్లివీధి, నేతాజీ వీధులలో పర్యటించారు. నిర్మాణంలో నున్న డ్రెయిన్‌ను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. విధులు సక్రమంగా, బాధ్యతాయుతంగా అంకిత భావంతో నిర్వ ర్తించాలని ఆదేశించారు. 17వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ మేస్త్రీల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాలులు, కళ్యాణ మండపాల బదులు పిల్లలకు ఆట స్థలాలుగా ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు.పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు, ఆర్.ఓ రమేష్, ఏ.ఇ విల్సన్, నాయుడు, యస్.ఐలు సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

## శివాలయాలకు కార్తీక శోభ

కొయ్యూరు : శివాలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. కార్తీక మాసం ప్రారంభం కావడంతో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొయ్యూరులో వెలసిన భ్రమరాంబిక సహిత మల్లిఖార్జునస్వామి ఆలయానికి ఈ మాసంలో మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. సకలపాపాలను హరించే ఉత్తరవాహిని కూడా ఆలయం చెంతనే ఉండటంతో పుణ్యస్నానాలు ఆచరిస్తారు.

# మోడీకి అధికార ప్రతినిధులు జగన్, పవన్

భీమునిపట్నం : మోడీ కి అధికార ప్రతినిధులు జగన్, పవన్ లనీ టీడీపీ రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు దేశ స్థాయిలో చంద్రబాబు క్రేజ్ పెరుగుతుండడంతో విపక్షాలు తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు అద్వానీ ని కలవడానికి మోడీ చేస్తున్న విన్యాసాలు అత్యంత హాస్యాదికంగా ఉన్నాయని అన్నారు .అదేవిధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ పోలవరం పై వ్యతిరేక వాఖ్యలు, టీడీపీ నాయకులు పై అవగాహన లేని నిందలు,ఆత్మాభిమానం నినాదం పై దీక్షకు దిగుతాననీ చెప్పడం ఇవన్నీ చూస్తుంటే కేంద్రం స్క్రిప్ట్ ను వల్లె వేయడంగా కనిపిస్తుందనీ అన్నారు. జగన్ పరిస్థితి కూడా ఈవిధంగా నే ఉందని అన్నారు.ప్రజాస్వామ్యం కాపాడేందుకు,అత్యున్నత సంస్థలను నిలబెట్టేందుకు చంద్రబాబు చేస్తున్న ధర్మపోరాటంనకు అన్ని పార్టీలు ఇస్తున్న మద్దతు కు కేంద్రం నకు వణుకు పుట్టిస్తోందనీ అన్నారు.రాజకీయ వ్యవస్థ ల పట్ల,రాజనీతి పట్ల కనీసం గౌరవం లేని మోదీని సమర్థించే వైకాపా, జనసేన లకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు ,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదర్శిని ద్వారా సమస్యలు పరిష్కారం

### మండల ప్రత్యేక అధికారి కె.శాస్త్రి


అమృతపురం గ్రామంలో గ్రామదర్శినిలో మాట్లాడుతున్న కె.శాస్త్రి

సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామంలో శుక్రవారం గ్రామదర్శిని-గ్రామ వికాసం కార్యక్రమం అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల ప్రత్యేక అధికారి కె.శాస్త్రి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించడానికి గ్రామదర్శిని కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు మాట్లాడుతూ తాగేనీరు అదనంగా వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరారు. హౌసిగ్ సైట్స్‌కు కొత్త లబ్ధిదారుల నుండి దరఖాస్తులు సేకరించి వారికి ఇల్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు. అనంతరం అధికారులతో గ్రామవీధుల్లో పర్యటించి గ్రామాన్ని సందర్శించారు. నూతనంగా నిర్మించిన సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఎంజిఎన్ఆర్ఇసిఎస్ పారమేషన్ రోడ్లును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆర్ఆర్‌కె నర్సింగ్ రావు, ఇఓఆర్డి కె.సూర్య నారాయణ, ఏఓ శ్రీదేవి, ఐసిడిఎస్ అధికారి శ్రీ గౌరి హౌసింగ్ ఏఇ చంద్రశేఖర్, మాజీ గ్రామ సర్పంచ్ గండి వెంకటరమణమ్మ, మాజీ వార్డు మెంబర్ గండి సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.


# ఈనెల 12వ 70.13 కోట్ల రూ. విలువగల యూనిట్లు పంపిణీ

### ఇన్‌ఛార్జి కలెక్టర్ జె.వెంకటరణారెడ్డి



విజయనగరం: ఈనెల 12వ తేదీన జరగనునున్నమెగా గ్రౌండింగ్ మేళాకు అన్నిఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలక్టర్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12వ తదేఈ ఉదయం స్థానిక అమోధ్యా మైదానంలోను, మద్యాహ్నం 3 గంటలకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 2016-17, 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో సంక్షేమ శాఖల ద్వారా మంజూరు చేసిన 70.13 కోట్ల రూపాయల విలువగల యూనిట్లను, ఆస్తులను 12,447 మంది లబ్ధిదారులకు అందిం చడం జరుగుతుందని తెలిపారు. బి.సి.కార్పరేషన్ ద్వారా ఆదరణ-2 పథకంలో 8,682 మందికి 13.02 కోట్ల రూపాయల పరికరాలు , బ్యాంక్ లింకేజ్ &క్రిద 3,432 మందికి 34.40 కోట్ల విలువలగల ఆర్థిక సహాయం, ఎస్సీ కార్పరేషన్ దా&ఆరా 334 మందికి 6.80 కోట్ల రూపాలయల విలువగల ఆస్తులను, ఐ.టి.డి.ఎ ద్వారా 310 మందికి 6.40 కోట్ల రూపాయల విలులవగల ఆస్తులనుఅందజేయనున్నామని తెలిపారు. మెప్మా, వ్యవసాయశాఖ, ఇతర శాఖల ద్వారా 689 మందికి 16 కోట్ల విలువగల ఆర్థిక సహాయం అందజేయనున్నామని తెలిపారు. విజయవాడ నుంచి తెప్పించిన యూనిట్లను నియోజకవర్గాల వారీగా గొడౌన్లలో బధ్రపర్చామని,లబ్ధిదారుల వాటాగా 10 శాతంకట్టించామని,మంజూరు ఉత్త ర్వులు కూడా ఇచ్చావిమని తెలియజేశారు. నాలుగు నియోజకవర్గాల వారికి పార్వతీపురం లోనూ, ఐదు నియోజకవర్గాల వారికి విజయనగరంలోనూ ఆస్తులు పంపిణీ ఉంటుందన్నారు. వచ్చే ఏడాదినుంచి ప్రణాళికాబద్ధంగా ధాన్యం సేకరణ జరుగుతుందని, 15 రోజులకు ఒకసారి తనిఖీలు చేస్తామని, ఈ నెల 12వ తేదీలోగా సిఎంఆర్ రైస్ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. మిల్లులకు పరిమితుల మేరకే అనుమతులు ఇచ్చామని చెప్పారు. జిల్లాలో 13 చోట్ల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, సాలూరులో ప్రత్తి కొనుగోలుకేంద్రం ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ సమావేశంలో సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.సునీల్ రాజ్‌కుమార్, బి.సి.సొసైటీ ఏ.డి. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మోనియా గ్యాస్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలి



పరవాడ : మండలము భరణికం గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో అమ్మోనియా గ్యాస్ కంపెనీకి వ్యతిరేకంగా గ్రామస్తులు ఫిర్యాదు చేసారు. అమ్మోనియం గ్యాస్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో సంతకాల సేకరణ చేసి ఫిర్యాదు పత్రాన్ని గ్రామ సభలో ప్రత్యేక అధికారి కి గ్రామస్తులు అందజేసారు.సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ప్రత్యేక అధికారి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఏకపక్షంగా హానికరమైన గ్యాస్ కంపెనీ మా గ్రామం నుండి తరలించాలని ముక్తకంఠంతో గ్రామస్తులు ప్రత్యేక అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలోతాజామాజీ సర్పంచ్ బొండా తాతారావు, బొండా సన్నిదేముడు, పెదిశెట్టిశేఖర్, కోరుకొండ శ్రీనువాసు రావు అదిక

# పట్టణంలో హత్య, అరాచకాలను అరికట్టాలి

### - మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : పట్టణంలో హత్య, అరాచకాలను అరికట్టాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపి నియోజకవర్గ సమన్వయ కర్త కరణం ధర్మశ్రీ డిమాండ్ చేస్తున్నారు. చోడవరంలో సంచనలం కలిగించిన ఇంటర్ విద్యార్థినిమృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వైసీపి ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ వారు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ అధికార పార్టీ హత్యా రాజకీయాలకు అమాయకులు బలవుతున్నారన్నారు. విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా వార్ని కఠినంగా శిక్షించాలని, పేట్రేగిపోతున్న నేరగాళ్లను కఠినంగా శిక్షించి, నేరాలను అదుపులోకి తీసుకురావాలన్నారు. అనంతరం అనకాపల్లి వైసీపి పార్లమెంటరీ నియెజకవర్గ సమన్వయ కర్త వరుదు కళ్యాణి మాట్లాడుతూ మహిళలపై నేరాల సంఖ్య పెరుగుతోందని, సైబర్ నేరాలు పెరుగుతున్నాయని తెలిపారు. నేరాలు మరింత అదుపు తప్పకముందే, దారి తప్పుతున్న యువతను మంచి మార్గంలో నడిపించవలసిన బాధ్యత తల్లితండ్రులది, పోలీసులదేనని తెలియజేసారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గవరపాలెంలో అగ్ని ప్రమాదం

### బాధితులకు అండగా ఉంటానన్నా సీతారాం





అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం సంతోషిమాత గుడివద్ద అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక గవరపాలెంలో గురువారం రాత్రి సమయంలో ఈ సంఘటన జరిగింది. గవరపాలెం సంతోషిమాత కోవెల పక్కన వైఎస్సార్ రైతు బజార్ ఎదురుగా గల పూరిల్లు శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తి పూర్తిగా కాలి బూడిదయ్యింది. ఇంట్లో కోరిబిల్లి నూకరత్నం అనే మహిళ తన తల్లి ,ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తుంది .నూకరత్నం తల్లి సావిత్రమ్మ నాలుగు రోజుల క్రితమే కాశీ యాత్రకి వెళ్ళింది. దీంతో ప్రమాద సమయంలో నూకరత్నం ఇద్దరుపిల్లలు మాత్రమే ఉన్నారు .తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఇంటి వెనుక వైపు నుంచి పొగరావడం గమనించిన నూకరత్నం కుమారుడు అప్రమత్తమై బయటకు తీసుకుని వచ్చేశాడు. వీరి కేకలు విని బయటికి వచ్చిన చుట్టుప్రక్కల వారు అప్పటికే పెద్ద మంటలు రేగడం చూసి ఫైర్ ఇంజిన్ వారికి పోలీసులకు సమాచారం అందించారు.ఫైర్ సిబ్బంది హుటాహుటిన మంటలు అదుపు చేశారు .అయితే అప్పటికే పొడవైన పూరిపాక మొత్తం దగ్ధమై మొండి గోడలు మాత్రమే మిగిలాయి. ఈ ప్రమాదంలో ఇంట్లో బీరువాలో దాచిన లక్ష రూపాయలు మరియు కొంత బంగారం వెండి సామానులు అగ్నికి ఆహుతయ్యాయి . ఈ ప్రమాదంలో పక్కనే ఉంటున్న దాడి వాసు, దాడి బుజ్జి ఇంటిలో కూడా మంటలు వ్యాపించడంతో బట్టలు, రెండు ఏసీ మిషన్లు, సామాగ్రి కాలిపోయాయి.ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కావాలనే ఇంటికి నిప్పు పెట్టి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని, అగ్నిప్రమాదంలో సర్వంకోల్పోయిన బాధితులను పరామర్శించి, తక్షణమే అక్కడ ఇంటి పునరుద్ధరణ పనులను జనసేన పార్టీ ఆద్వర్యంలో చేపడతామని హామీ ఇచ్చారు. సీతారాం చూపిన చొరవ పట్ల, బాధితులు హర్షం వ్యక్తం చేసారు.

# ట్రాఫిక్ నియమాలపై సదస్సు...ర్యాలీ




విజయనగరం: విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించేందుకుగాను విజయనగరం పట్టణ ట్రాఫిక్ పోలీసుల శుక్రవారం నాడు విజయనగరం పట్టణం, అయ్యన్నపేట వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బ్రాంచ్ 2లో 'అవగాహన సదస్సు'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికిట్రాఫిక్ ఎస్ఐలు ఎస్. వాసుదేవ్, జి. కళాధర్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ వాసుదేవ్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ట్రాఫిక్ నియమాలు, భద్రత నియమాల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగియుండాలన్నారు. రోడ్లు దాటే సమయాలలో జాగ్రత్త వహించాలని, రాకపోకల వాహనాలను గమనించాలని, వాహనాలురావడం లేదని నిర్ధారించుకున్న తరువాతనే రోడ్డు దాటాలని సూచించారు. ట్రాఫిక్ ఎస్ఐ జి. కళాధర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ట్రాఫిక్ హెచ్చరికలను తెలిపే సైన్ బోర్డుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగియుండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. తమ ఇంటిలో ఎవరైనా పెద్దవారు వాహనాలు నడిపినపుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా తల్లిదండ్రులు, పెద్దవారికి సూచించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని, లైసెన్సు కలిగిన వ్యక్తులు మాత్రమే వాహనాలు నడిపేందుకు అర్హులని, అలా కాకుండా మైనర్లు లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా శిక్షార్హులన్నారు. అనంతరం, శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణం చేసేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని,గంటకు 60 కి॥మీ॥ల కంటే ప్రయాణ వేగం మించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమేరోడ్లు దాటడం చేయాలని ప్లేకార్డ్సును చూపుతూ పాఠశాల నుండి కలెక్టరేట్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.మార్గంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వాహనదారులు, సీటు బెల్టులు పెట్టుకున్న వాహనదారులు, హెల్మెట్ ధరించిన వారికి విద్యార్థులు గులాబీలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వాసుదేవ్, కళాధర్, శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ సహిత నవశక్తి ఆలయము ల సింహద్వారం ప్రతిష్ట

భీమునిపట్నం : భీమిలి మండలం లోని గంగడపాలెం, గోవుపేట, చీపుళ్ళపాలెం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ సహిత నవశక్తి ఆలయము ల సింహద్వారం ను రాష్ట్ర మానవవనరుల శాఖామంత్రి గంటాశ్రీనివాసరావు ప్రతిష్టించారు.

ఈసందర్భంగా తొమ్మిది అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గరికిన ఎల్లయ్య, గరికిన సుధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పలనర్సింహరాజు, టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ సి.హెచ్. విజయ్ బాబు,ఎం.పి.పి యరబాల కృష్ణవేణి,డి.ఎల్.డి.ఎ చైర్మన్ గాడు వెంకటప్పడు, డి.ఎ.ఎన్ రాజు, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు, సర్పంచ్ మైలపిల్లి నల్లమ్మ, మత్స్యకార నాయకులు కారి అప్పారావు, రాము,గురువులు, ఎం.పి.టి.సి కారి నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రింగ్ అయిన కాంట్రాక్టర్లు

యానాం: స్థానిక కొత్తబస్టాండ్‌లోని వివిధ పనులకు మున్సిపాలిటీ వేలంపాట నిర్వహించగా కాంట్రక్టర్లు కుమ్మక్కై (రింగ్) చౌకగా వేలంపాట దక్కించుకొన్న వైనంపై సర్వత్రా బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మున్సిపల్ సమావేశపు హాలులో మున్సిపల్ కమీషనర్ జి గౌరీ సరోజ అధ్యక్షతన కొత్త బస్టాండ్‌లోని ఆశీలు వసూలు, అతిధిగృహం, వివిధ రకాల పనులకు రూ. 9.60 లక్షలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో నలుగురు కాంట్రాక్టర్లు పాల్గొని కుమ్మక్కై రూ. 10 లక్షలకు వేలంపాటను దక్కించుకున్నారు. మున్సిపాలిటీకి ప్రతియేటా సుమారు రు. 15 లక్షలు ఆదాయం వస్తుండగా దీనిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు తొలుత వేలంపాట నిర్వహించగా అందులో రూ. 12 లక్షల నుండి పాట నిర్వహించగా అప్పుడు కాంట్రాక్టర్లు రింగ్ అయ్యి వేలం పాటను రూ. 6 లక్షలకు తగ్గిస్తేనే పాటలో పాల్గొంటామని చెప్పడంతో అధికారులు వాయిదావేసారు. ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు 25 శాతం తగ్గించి వేలం పాటను నిర్వహించినప్పటికీ కాంట్రాక్టుర్లు కుమ్మకు అవ్వడంతో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టినట్లు అయ్యిందని అధికారులు చౌకబేరంగా వేలం పాట నిర్వహించి మున్సిపాలిటీ ఆదాయాన్ని వేరే వ్యక్తులకు ధారాదత్తంచేస్తున్నారని పలువురు నాయకులు ఆరోపణలుచేశారు. కుమ్మక్కైన కాంట్రాక్టుర్లు ఒక్కొక్కరికి రూ. 1 లక్ష చొప్పున చేతులు మారాయని ఆరోపించారు. ఈ వేలం పాటను రద్దుచేసి మునిసిపాలిటీ ఆదాయాన్ని కాపాడేందుకు మున్సిపల్ ఉద్యోగులతోనే వసూలు చేయించాలని ఇప్పటికే మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ఈ వేలం పాట ద్వారా మరింత దిగజారిపోయే పరిస్థితుల ఏర్పడుతున్నాయిని ఆరోపించారు. ఈ విషయంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీకి చీఫ్ సెక్రటరీ మున్సిపల్ డైరెక్టర్‌కు అధికారుల తీరుపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



*దక్షిణ నియోజకవర్గంలోని 29వ వార్డుకు చెందిన వాసుపల్లి రుప్మగజుడు కుమారుని వివాహానికి హాజరై నూతన వధువరులు ఎల్లాజీ మరియు నీలవేణిలను అశీర్వదిస్తున్న దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, 29వ వార్డు అధ్యక్షురాలు పద్మావతి, నాయకులు లండరమణ తదితరులు.*

# 13నుంచి యాదవ యువతకు క్రీడాపోటీలు





విశాఖపట్నం: విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాధా కృష్ణ మహెూత్సవ వేడుకలు పురస్కరించుకుని ఈ నెల 13 నుంచి 19 వరకు ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానంలో యాదవ కుటుంబ సభ్యులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ కన్వీనర్ మొల్లి అప్పారావు యాదవ్ తెలిపారు. శుక్రవారం సీతమ్మధార నార్ల భవనం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో యాదవులందరూ ఐక్యమత్యంతో ఎంతో వైభవంగా నిర్వహించే రాధాకృష్ణ మహెూత్సవాన్ని ఈ నెల 23న ఆర్కే బీచ్ రోడ్ గోకుల్ పార్కులో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మహెూత్సవాలను పురస్కరించు కుని జిల్లాలో ఉన్న యాదవ యువతలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రికెట్, కబడ్డీ, షటిల్ బ్యాట్మింటన్ డబుల్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనదలిచిన యాదవ క్రీడాకారులు టీమ్ పేరు, ప్రాంతం, టీమ్ సభ్యుల పేర్లు, ఫోన్ నెంబర్లు పూర్తి వివరాలతో ఈ నెల 12లోపు 99890 34999, 97008 63886 లను సంప్రదించాలని కోరారు.

ఈ సమావేశంలో యాదవ నాయకులు డొక్కర శ్రీనివాస్ యాదవ్, జి. చంద్రశేఖర్, బొట్టా వెంకటరమణ, బద్దం వెంకటరమణ, సరిపల్లి గోవింద్, నమ్మి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సీపట్నంలో 24, 25 తేదీలలో

# రాష్ట్రస్థాయి జూనియర్ స్కేటింగ్ పోటీలు

### - మంత్రి అయ్యన్న పాత్రుడు



నర్సీపట్నం : ఈనెల 24, 25 తేదీలలో నర్సీపట్నంలో రాష్ట్రస్థాయి జూనియర్ స్కేటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శుక్రవారం ఎస్‌కెపిటి కాంప్లెక్స్‌లో అర్జున స్కేటింగ్ అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5వ మినీ స్కేటింగ్ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర స్కేటింగ్ క్లబ్ నర్సీపట్నం ను ఎంపిక చేసిందని వెల్లడించారు. 6 సం.ల లోపు, 6-8 సం.ల బాలబాలికలకు రెండు గ్రూపులుగా స్కేటింగ్ లో వివిధ పోటీలను నిర్వహిస్తారన్నారు. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలన్నారు. పోటీలకు వచ్చే క్రీడాకారులకు, వసతి, భోజన సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 600 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గంటారని చెప్పారు. పోటీల నిర్వహణకు సభ్యులతో వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. పోటీలను గూర్చి ప్రచార హెూర్డింగ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. 25వ తేదీ రాత్రి విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వెలగా నారాయణరావు, కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ జె. నాగేంద్ర రాజు, ట్రెజరర్ జె. వి. రాజ్ కుమార్, డాక్టర్ ఎమ్. వెంకటరమణ, మళ్ళ గణేష్, ఫిజియోథెరఫిస్ట్ సాదిమా, జిమ్ పురుషోత్తం, కోచ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# 12న నేత్రవైద్య శిబిరం

తాళ్లరేవు: ఈ నెల 12న లయన్స్ క్లబ్ కార్యాలయంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహిస్తామని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కటకంశెట్టి సత్యనారాయణమూర్తి తెలిపారు. 12న ఉదయం 9 గంటల నుండి ఈ వైద్య శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యులకు తెల్లకార్డు కల్గిన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక పరికరాలతో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్ పి. సత్యనారాయణ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యుకుడి మృతి

తాళ్లరేవు: గోవలంకా ఏటుగట్టు రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం సాయంత్రం జరిగిన ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామచంద్రపురానికి చెందిన పెద్దిరెడ్డి వీర్రాజు (25), వి. వీరనాగేశ్వరరావులు యానాంకు వెళ్ళారు. తిరిగి ద్విచక్రవాహనంపై రామచంద్రపురం వెళ్తుండగా గోవలంక వద్ద అదుపుతప్పి పడిపోయారు. ద్విచక్రవాహనం గోదావరి గట్టునుంచి 15 అడుగుల లోతులో కిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో వీర్రాజు అక్కడిక్కడ మృతిచెందగా వీరనాగేశ్వర రావుకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడికి చికిత్స నిమితం యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదేచేసి దర్యాప్తుచేస్తున్నారు.

# వైఎస్ఆర్‌సిపిలోకి భారీ చేరికలు

పెద్దాపురం: పెద్దాపురం వైఎస్ఆర్‌సిపిలో పెద్దాపురం మండలంలో గల పలు గ్రామాలలో కో ఆర్డినేటర్ దవులూరి సమక్షంలో వైఎస్ఆర్‌సిపిలోకి భారీ సంఖ్యలో కార్యకర్తలు చేరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోగల తాటిపర్తి, చంద్రమాంపల్లి, దివిలి, తిరపతి, జీరాంగపేట మల్లాం గుడివాడ, సిరివాడ, చదవాడ, గోరింట, కాంద్రకోట, జె. తిమ్మపురు కొండపల్లి, ఆర్‌బి పట్నం, ఆర్‌బి కొత్తురు, గ్రామాలకు చెందిన సుమారు 2 వేల మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. తొలుత పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించి, దొరబాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. దొరబాబు పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ఆదేశాలతో దొరబాబు గెలుపుకి నిరంతరం కృషిచేయగలమని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గోపుమురారి, బంగారు కృష్ణ, గోపు నారాయణమూర్తి, శంకరరావు, నవరబాబ్జీ, ఇనుకొండ వీర విష్ణచక్రం అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వైసిపి కృషి


కాజులూరు: శీలలంక గ్రామంలో వైసిపి నాయకులు శుక్రవారం రావాలి జగన్, కావాలి జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణతోపాటు వైసీపీ నాయకులు గ్రామంలో పర్యటించి నవరత్నాల పథకంపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి అనారోగ్య పరిస్థితుల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిపాలనలో లభించిన ఆరోగ్యశ్రీ భరోసా మళ్ళీ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపీ నాయకులు, పోతురాజు, బాబూరావు, సూర్యచంద్ర కుమార స్వామి, ప్రసాదు, వైసిపీ ఎంపిటిసీలు, తదితరులు పాల్గొన్నారు.

# బాక్సైట్‌కు వైసిపి వ్యతిరేకమే



మాకవరపాలెం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మన్యంలో ఉన్న బాక్సైట్‌కు వ్యతిరేఖమని అన్‌రాక్ భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు, వైసిపి నాయకులు రుత్తల యర్రాపాత్రుడు పేర్కొన్నారు. శుక్రవారం మాకవరపాలెంలో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా సరుగుడులో ఉన్న బాక్సైట్‌ను లేటరైట్ పేరుతో ఒరిస్సాలోని వేదాంత కంపెనీకి తరలిస్తున్నారన్న విషయం మాజీ మంత్రి బాలరాజుకు కనపడలేదా అని ప్రశ్నించారు. అన్‌రాక్ కంపెనీ నిర్మాణ కాలంలో బాక్సైట్ తవ్వకాలకు అనుమతులు ఇచ్చినట్లు బాలరాజుకి తెలియదా అన్నారు. మన్యంలో బాక్సైట్‌కు ఎప్పుడూ వ్యతిరేకమన్నారు. అయితే సరుగుడులో లేటరైట్ పేరుతో తరలిస్తున్న బాక్సైట్‌ను అన్‌రాక్ కంపెనీకి ఇచ్చి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నిరుద్యోగులకు ఉద్యోగులు ఇప్పించాలని కోరారు. జిఒ నెంబరు 97జిఒను రద్దు చేయడం అనే కన్నా సరుగుడు బాక్సైట్‌ని తరలించడం ఆపాలని ప్రభుత్వాన్ని ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకై వినతి



కాకినాడ : కాకినాడ వివేకానంద పార్కులో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ .అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాని మాల మాహానాడు నల్లిరాజేష్ వర్గం డిమాండ్ చేసిది.ఈ మేరకు జిల్లాఅధ్యక్షుడు ఏనుగుపల్లి కృష్ణ ఆధ్వర్యంలో నగర మేయర్ సుంకర పావనికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ వివేకానంద పార్కులో ఎందరో మహానుబావుల విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవించారని, అలాగే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించి తమ ఔదార్యాన్ని చాటుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన రాష్ట్ర లేబర్ మంత్రి పితాని.సత్యనారాయణ

### టిటిడి బోర్డు మెంబర్ రుద్రరాజు పద్మరాజు





అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్ మంత్రి పితాని.సత్యనారాయణ కుటుంబ సమేతముగా మరియు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ శ్రీ రుద్రరాజు పద్మరాజు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర ఆలయ మర్యాదలతో ఘన స్వాగతము పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేశారు. అనంతరం ఈవో ఎమ్.జితేంద్ర శ్రీ స్వామివారి ప్రసాదాన్ని, జ్ఞపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ,సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి నాయకుల అరెస్టుకు నిరసనగా ఆందోళన



అనకాపల్లి : భారతీయ జనతాపార్టీ నాయకులు అరెస్టుకు నిరసనగా అనకాపల్లి నెహ్రుచౌక్‌లో గురువారం రాత్రి స్దానిక నాయకులు ఆందోళన నిర్వహించారు. పార్టీ పట్టణ శాఖ ఆద్వర్యంలో ఈ ఆందోళన జరిగింది. మాజీ మంత్రి మాణిక్యాలరావు, రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, రాజ్యసభ సభ్యుడు జీవిఎల్ నర్సింగరావు, గోకరాజు గంగరాజులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈ ఆందోళన జరిగింది.

ఈ సందర్భంగా పట్టణ అద్యక్షులు కోలపర్తి శ్రీను, జిల్లా పార్టీ అధ్యక్షులు పొన్నగంటి అప్పారావు, ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2019 ఎన్నికలలో తెలుగుదేశంపార్టీఎటువంటి నిరంకుశ వ్యవహారాలకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొణతాల అప్పలరాజు, ఏ. శంకర రావు, ఎన్ఎన్ అప్పారావు, కర్రి రామకృష్ణ, కోరిబిల్లి సోమునాయుడు, రమేష్, బోయిన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.

# ముస్లీంల సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: ముస్లీం సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. విశాఖ దక్షిణం, 23వ వార్డు, జామీయా మజీదు సమీపంలో ముస్లీం ప్రజాదర్బార్ నిర్వహించారు. ముస్లీంలను సమస్యలు అడిగితెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశాలు జారీచేశారు. ముస్లీంల అభ్యున్నతికి, మైనార్టీ రుణాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బంగారి రవిశంకర్, ఫయాజ్ రెహమాన్, చిన రెహమాన్, హనీఫ్, నాసిప్, జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో పూర్తిస్థాయి గోదావరి జలాలు

### - చినరాజప్ప

పెద్దాపురం : పెద్దాపురం పట్టణ ప్రజలకు పూర్తిస్థాయి గోదావరి జలాలను అందించడానికి ప్రతిపాదనలు పంపినట్లు ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. స్థానిక 23 వ వార్డులో జరిగిన నగర దర్శని కార్యక్రమంలో మాట్లాడుతూ గోదావరి జలాలు పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో అందించడానికి, పాత పైపులైన్లు సామర్ధ్యాన్ని పెంచడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నియోజక అభివృద్ధికి వెయ్యి కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రావెలు వినియోగంపై పవన్‌కల్యాణ్ చేసిన ఆరోపణలలో నిజంలేదని ప్రభుత్వ అనుమతి, అదేశాలమేరకు గ్రావెలు వినియోగించడం జరిగిందన్నారు. అభివృద్ది పనులకు కౌన్సిలర్లు, చైర్మన్ అందిస్తున్న సహకారానికి అభినందనలు తెలిపారు. చైర్మన్ రాజా సూరి బాబురాజు మాట్లాడుతూ పెద్దాపురం ప్రజలకు పూర్తిస్థాయిలో గోదావరి జలాలు అందించడానికి ప్రస్తుతం ఉన్న 5 ఎంఎల్‌డి మరో 7 ఎంఎల్‌డిలు జతచేసి పూర్తిస్థాయిలో త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోబడునని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉల్లిమంగ, అత్మాచైర్మన్, కె. రాంబాబు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ప్రారంభం

నర్సీపట్నం : నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పెదబొడ్డేపల్లిలో జిల్లా పరిషత్ ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు, హ్యాండ్‌వాష్‌లను, రోటరీ క్లబ్ అద్యక్షులు సుతాపల్లి శ్రీకాంత్ తన తాతగారి పేరు మీద రూ.3లక్షల ఖర్చుతో కళావేదికనును శుక్రవారం రోటరీ డిస్ట్రిక్ 3020 గవర్నర్ జి.విశ్వనాధ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ బుద్దా రమణాజీ, రోటరీక్లబ్ అద్యక్షులు సుతాపల్లి శ్రీకాంత్, కార్యదర్శి పి.నారాయణరావు, కోశాధికారి సిహెచ్.సతీష్, పాస్టర్ ప్రెసిడెంట్ దంగేటి వెంకటేశ్వరరావు, రీజనల్ చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మూర్తి, రోటరీ క్లబ్ సభ్యులు వినాయక వెంకటేష్, జెవి.రాజ్‌కుమార్, పాఠశాల . పాఠశాల ప్రిన్సిపాల్ లడుగు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## తొలిసారి స్వీయగళంతో..



మన కథానాయికలు వెండితెరపై సొంత గళాన్ని వినిపించడం కొత్తేమి కాదు. గత కొన్నేళ్లుగా అగ్ర నాయికలందరూ అరువు గొంతుకు స్వస్తిపలికి స్వీయగళాన్ని వినిపించడానికి ఆసక్తిని చూపిస్తున్నారు. ఛార్మి, రకుల్‌ప్రీత్‌సింగ్, సమంత, కీర్తిసురేష్ వంటి తారలు సొంతంగా డబ్బింగ్ చెబుతూ అభిమానుల్ని అలరిస్తున్నారు. ఈ జాబితాలో గోవా భామ ఇలియానా చేరింది. తాజా చిత్రం అమర్ అక్బర్ ఆంటోనిలో ఈ అమ్మడు తెలుగులో డబ్బింగ్ చెబుతున్నది. సుదీర్ఘ విరామం తర్వాత తెలుగులో పునరాగమనం చేస్తున్న ఇలియానా ఈ సినిమాపై ఎన్నో ఆశల్ని పెట్టుకుంది. తెలుగులో ఈ సొగసరి తొలిసారి డబ్బింగ్ చెబుతుండటం మరో విశేషం. రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీనువైట్ల దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ నెల 16న విడుదలకానుంది. రవితేజ-ఇలియానా కలయికలో వస్తున్న నాలుగో చిత్రమిది.

దీంతో ఈ సినిమా అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ నెల 10న ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నారు.

ఈ చిత్రం తనకు పూర్వవైభవాన్ని తీసుకొస్తుందనే విశ్వాసంతో ఉంది ఇలియానా. ఇందులో రవితేజ అమర్ , అక్బర్, ఆంటోనిగా త్రిపాత్రాభినయం చేస్తున్నారు. అధికభాగం అమెరికాలో చిత్రీకరణ జరిపారు. సునీల్, లయ, వెన్నెలకిషోర్, రవిప్రకాష్, తరుణ్‌అరోరా, ఆదిత్యమీనన్, అభిమన్యుసింగ్, విక్రమ్‌జిత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ: శ్రీనువైట్ల, వంశీ రాజేష్ కొండవీటి, సహనిర్మాత: ప్రవీణ్ మర్పూరి, సంగీతం: తమన్, ఎడిటర్: ఎం.ఆర్.వర్మ, ఆర్ట్: ఏ.ఎస్.ప్రకాష్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై.రవిశంకర్, మోహన్ చెరుకూరి, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీను వైట్ల.

## జనవరికి మిస్టర్ మజ్ను

అఖిల్ అక్కినేని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం మిస్టర్ మజ్ను. వెంకీ అట్లూరి దర్శకుడు. నిధి అగర్వాల్ కథానాయిక. శ్రీవెంకటేశ్వర సినీచిత్ర పతాకంపై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. ఇదొక యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్. అఖిల్‌ని కొత్త కోణంలో ఆవిష్కరిస్తున్నాం. ప్లేబాయ్ తరహా పాత్రలో అఖిల్ నటిస్తున్నాడు. ఆయన పాత్ర చిత్రణ నవ్య పంథాలో సాగుతుంది. వినోదానికి పెద్దపీట వేశాం. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి చిత్రాన్ని జనవరికి ప్రేక్షకల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం. తప్పకుండా ఆకట్టుకుంటుందనే నమ్మకముంది అన్నారు. నాగబాబు, ప్రియదర్శి, జయప్రకాష్, హైపర్ ఆది తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్, పాటలు: శ్రీమణి, ఛాయాగ్రహణం: జార్జ్ సి.విలియమ్స్, ఎడిటింగ్: నవీన్ నూలి, ఆర్ట్: అవినాష్ కొల్ల, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వెంకీ అట్లూరి.





## లిసా రహస్యమేమిటి?

అంజలి కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం లిసా. రాజు విశ్వనాథ్ దర్శకుడు. పీజీ మీడియా వర్క్స్ పతాకంపై పీజీ ముత్తయ్య నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ఇండియాలో మొదటి స్టీరియోస్కోపిక్ 3డీ హారర్ చిత్రంగా హీలియం 8కే కెమెరాతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. అంజలి పాత్ర చిత్రణలో భిన్న పార్శ్వలుంటాయి. లిసా వెనకున్న కథేమిటి? ఆమె జీవితంలో చోటుచేసుకునే అనూహ్య సంఘటనలేమిటి? అనే విషయాలు ఆసక్తిని పంచుతాయి అన్నారు. ఇప్పటికే వందరోజుల పాటు చిత్రీకరణ జరిగింది. ప్రీలుక్ పోస్టర్‌కు మంచి స్పందన లభించింది. కథానుగుణంగా మంచి పాటలు కుదిరాయి. క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. తాను తొలిసారి నటిస్తున్న త్రీడీ చిత్రమిదని కథానాయిక అంజలి ఆనందం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి కెమెరా: పి.జి.ముత్తయ్య, సంగీతం: సంతోష్ దయానిధి, కథ, దర్శకత్వం: రాజు విశ్వనాథ్.

## సందీప్‌కిషన్‌కు జోడీగా...



బాహుబలి తరువాత కొంత స్పీడు తగ్గించిన తమన్నా సినిమాల ఎంపికలో మళ్లీ జోరు పెంచింది. చిరంజీవితో కలిసి సైరా, వెంకటేష్‌తో ఎఫ్2, ప్రభుదేవతో కలిసి అభినేత్రి-2, సోలో నాయికగా దటీజ్ మహాలక్ష్మి చిత్రాల్లో నటిస్తూ బిజీగా వున్న తమన్నా తాజాగా మరో చిత్రానికి ఓకే చెప్పేసింది. సందీప్ కిషన్ కథానాయకుడి బాలీవుడ్ దర్శకుడు కునాల్ కోహ్లీ తెలుగులో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. నవదీప్, పూనమ్ కౌర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీక ృష్ణ క్రియేషన్స్ పతాకంపై రైనా జోషి, అక్షయ్ పూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా కథానాయికగా నటిస్తోంది. కాగా ఈ చిత్రానికి నెక్ట్స్ ఏంటీ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని లండన్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో చిత్రీకరించారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ రిలీజ్ తేదీని నిర్మాతలు త్వరలో ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: మనీష్‌చంద్ర, సంగీతం: లియోన్ జేమ్స్, పాటలు: రామజోగయ్యశాస్త్రి, మాటలు: గోపు కిషోర్‌రెడ్డి, సౌండ్ డిజైనింగ్: దరా సింగ్, అసోసియేట్ ప్రొడ్యూసర్స్: సతీష్ సాల్వి, సంజన చోప్రా.

## కలెక్టరేట్ వద్ద డిఎస్సీ అభ్యర్ధుల ధర్నా



కాకినాడ : పూర్తి స్థాయి డిఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రయివేటుటీచర్స్ ,లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద డిఎస్సీ అభ్యర్ధులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు పెదపాటి నానాజీ మాట్లాడుతూ 10వేల ఉద్యోగాలతో ప్రతీ సం॥రం డిఎస్సీ నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తుందని ఆందోళన చేసారు.హిందీపండిట్, లాంగ్వేజీ పండిట్ పోస్టులు 30శాతం భర్తీ చేయడం లేదని, 20వేలకు పైగా ఎస్‌జీటి పోస్టులు ఖాళీగా ఉన్నా ,ప్రయివేటు విద్యాసంస్థలను ప్రోత్సహించడం కొరకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని ఆరోపించారు. టెట్1 ప్రకటనకు ముందు 23వేల ఖాళీలని ప్రకటించి దాన్ని15వేలకు కుదించారని అలాగే టెట్2 10,352 పోస్టులని ప్రకటించి పరీక్షల తర్వాత 9వేలు ,ప్రస్తుతం 7వేల500లని చెబుతున్నారన్నారు. ఈప్రకటనలు డిఎస్సీ నిరుద్యోగులను గంధరగోళానికి గురి చేస్తున్నాయని ఆందోళన చేసారు. మొదట చెప్పి విధంగా అత్యధిక పోస్టులతో డిఎస్సీ నిర్వహించాలని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ అభ్యర్ధులందరికీ ఒకే ప్రశ్నా పత్రం ఉండాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో గుత్తుల నవీన్ కుమార్, మణిదీప్,వెంకటేశ్,రాయవరపు ఉదయ కిరణ్, అధిక సంఖ్యలో డిఎస్సీ నిరుద్యోగులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ మహానాడును జయప్రదం చేయాలి

### : బిజెపి ఒబిసి మోర్చా ఉపాధ్యక్షులు సంసాని రత్నకుమార్



అమలాపురం : శెట్టిబలిజ కులస్తులకు రెండు వేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 11న అమలాపురం హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన శెట్టిబలిజ మహానాడును శెట్టిబలిజ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఒబిసి ఉపాధ్యక్షుడు సంసాని రత్నకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 సంవత్సరంలో బోడసుకుర్రు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దొమ్మేటి వెంకటరెడ్డి కుల వివక్షలకు వ్యతిరేకంగా, సామాజిక ఉన్నతి కోసం కుల ఐక్యతను పునాది వేశారని, ఆయన స్ఫూర్తితో శెట్టిబలిజ మహానాడు కన్వీనర్ కుడిపూడి సూర్యానారాయణరావు గత 35 సంవత్సరాలుగా కుల ఐక్యతకు, సామాజిక, రాజకీయ ఉన్నతి కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నారని, స్వాతంత్ర్యం అనంతరం 72 సంవత్సరాలుగా శెట్టిబలిజ కులస్తులకు వారి జనాభా దామాషా ప్రకారం వారికి దక్కాల్సిన సీట్లు, రాజకీయ ప్రాధాన్యత దక్కకపోవడం వివిధ రాజకీయ పార్టీలు వీరిని కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూడడం దీనికి కారణం అని అన్నారు. విభజన ఆంధ్ర రాష్ట్రంలో బిసి కులాల్లో రెండవ పెద్ద సామాజిక వర్గంగా శెట్టిబలిజ కులస్తులు ఉన్నారని రాష్ట్రంలోని 174 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 18 అసెంబ్లీలలో గెలిచే అవకాశం ఉన్నదని మరో 16 అసెంబ్లీలలో గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో వారి కులస్తుల ఓట్లు ఉన్నాయని, మొత్తం మీద రాష్ట్రంలో 174 అసెంబ్లీలలో 34 అసెంబ్లీలలో వీరి కుల ప్రభావం ఖచ్చితంగా ఎన్నికల్లో కనబడుతుందని అన్నారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలో 10 అసెంబ్లీలలోను, 2 పార్లమెంటు స్థానాల్లో గెలిచే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అన్నారు. 2019 ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు శెట్టిబలిజ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చి వారికి గౌరమై అసెంబ్లీ సీట్లు కేటాయించకపోతే దాని ఫలితం రాజకీయ పార్టీల విజయంపై ప్రభావం చూపుతుందని అన్నారు. 2019 ఎన్నికల్లో బిజెపి శెట్టిబలిజ మహానాడు సభలోని డిమాండ్స్‌కు అనుగుణంగా ఉభయగోదావరి జిల్లాలోని ఎన్నికల వ్యూహాన్ని తప్పక అనుసరిస్తారని సంసాని రత్నకుమార్ పేర్కొన్నారు.

## అపోహలు వద్దు... జంటిల్‌మేన్ ఓప్పందం షురూ,

### ఈనెల 13న మంత్రుల పర్యటన ఖరారు : మెట్ల రమణబాబు



అమలాపురం,: అమలాపురం మున్సిపల్ చైర్మన్ పదవిపై అపోహలు వద్దని జంటిల్‌మేన్ ఓప్పందం మేరకే పార్టి కట్టుబడి పనిచేస్తుందని మెట్ల రమణబాబు అన్నారు. శుక్రవారం మెట్ల స్వగృహంలో జరిగిన పాత్రికేయుల సమావేశం రమణబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కుదుర్చుకున్న ఓప్పందం ప్రకారం యాళ్ళ మల్లేశ్వరరావు చైర్మన్‌గా వ్యవహరిస్తూ మరణించారు. ఈ నేపద్యంలో సీనియర్ నాయకుడైన చిక్కాల వినాయకరావు(గణేష్)ను పార్టి చైర్మన్ పదవి ఇవ్వాలని నిర్ణంచారు. ఈ నిర్ణయంపై జరిగిన జంటిల్ మేన్ ఓప్పందం ప్రకారం రెండు సంవత్సరాలు కాలంపాటు చిక్కాలకు చైర్మన్‌గా వ్యవహరించాలని తదుపరి కాలం మల్లేశ్వరరావు తనయుడు 4వార్డు నుండి ఎన్నికైన యాళ్ళ నాగసతీష్ ను చైర్మన్ కట్టబెట్టాలని పార్టి తీర్మాణించుకున్నారు.ఆషరతు ప్రకారం చైర్మన్ చిక్కాల ఆద్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులకు ప్రారంబోత్సవాల కార్యక్రమంకు ఈనెల 13న మంత్రులు ఆర్ధిక మంత్రి యనమల రాయకృష్ణుడు,మున్సిపల్ మంత్రి నారాయణ పర్యటన ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఖరారు చేయించినట్లు తెలిపారు. ఈ పర్యటనలో బాగంగా ప్రారంభత్సోవాలతో పాటు టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ సభ జరుగునని తెలిపారు. ఈ సభలో అమలాపురం పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన చైర్మన్ చిక్కాలను మంత్రులచే సత్కరించనున్నారు.

ఈ పర్యటన అనంతరం చిక్కాల ఓప్పందం మేరకు రాజీనామా చేస్తారని రమణబాబు తెలిపారు. ఈ రాజీనామా అనంతరం యాళ్ళ నాగ సతీష్‌ను చైర్మన్ ఆసనంపై కుర్చోపెట్టడం జరుగుతుందని, దీనిపై వేరే అపోహలుకు తావివద్దని నపైఉపముఖ్యమంత్రి చినరాజప్ప, శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావులు ఉంచిన బాద్యతప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సమావేశంలో రమణబాబు తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ చిక్కాల గణేష్, పట్టణపార్టి అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, మాజీ వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మీ, నల్లా స్వామినాయుడు, అల్లాడి సొంబాబు, మట్టపర్తి శ్రీరాముర్తి, దున్నాల దుర్గా, దేవరపల్లి శాంతకుమార్, నల్లా శ్రీదేవి,వలవల శివరావు,రామకృష్ణ,తదితరలు పాల్గొన్నారు.





డిశంబర్ 8,9 తేదీలలో గాజువాక రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరగబోయే శ్రీమతి ధరణి స్మారక రాష్ట్ర వాడో-ర్యూ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను కింగ్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం గ్రీన్ పార్క్ హోటల్‌లో అసోసియేషన్ ఛైర్మన్ బొగ్గు శ్రీను, డైనమిక్ సినీ ఫైట్ మాష్టర్స్ రామలక్ష్మణ్‌లు మరియు సినీ ఆర్టిస్ట్ షేక్ శ్రీను, కె. వెంకటరెడ్డి చేతులమీదుగా కప్ ఆవిష్కరణ జరిగింది. ఇందులో అసోసియేషన్ ప్రెసిడెంట్, సిహెచ్ శ్రీనువాసరావు, సెక్రటరీ జి గోపాలరావు, చీఫ్ ఆర్గనైజర్ జివి సిహెచ్‌ఎన్ మూర్తిలు పాల్గొన్నారు.

## మాస్టర్ బ్లాస్టర్ శిక్షణలో పృథ్వీ షా..



ముంబయి: వెస్టిండీస్‌తో అరంగేట్ర టెస్టులోనే శతకంతో అదరగొట్టిన యువ ఆటగాడు పృథ్వీ షా.. త్వరలో ఆస్ట్రేలియాతో ఆరంభం కానున్న టెస్టు సిరీస్‌కు భారత జట్టులో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. విండీస్‌తో తొలి టెస్టులో శతకంతో, రెండో టెస్టులో అర్ధశతకంతో మొత్తంగా 237పరుగులు సాధించిన ఈ కుడి చేతి వాటం బ్యాట్స్‌మన్.. ప్రస్తుతం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడట. విండీస్‌తో టెస్టు సిరీస్ అనంతరం పృథ్వీ.. దేశవాళీ వన్డే టోర్నీ దేవధర్ ట్రోఫీలో పాల్గొన్నాడు. ఇందులో ఇండియా-ఎ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అతను మోచేయి గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. గాయం నుంచి కోలుకునే క్రమంలో అతను తాజాగా సచిన్ అకాడమీలో నెట్స్‌లో చెమటోడుస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆసీస్ పర్యటనకు ఏవిధంగా సన్నద్ధం కావాలో సచిన్ అతనికి సలహాలు ఇస్తున్నట్లు అకాడమీ వర్గాల ద్వారా తెలిసింది.

సచిన్, ప్రశాంత్ శెట్టి, జగదీశ్ చౌహాన్ కలిసి పృథ్వీతో అకాడమీలో సుమారు గంటకు పైగా ప్రాక్టీస్ చేశారు. త్వరలో ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా పర్యటన నేపథ్యంలో పృథ్వీ పూర్తి స్థాయి ఫిట్‌నెస్‌తో ఉండేందుకు సచిన్, జగదీశ్ ఇరువురూ.. రబ్బరు బంతితో పృథ్వీకి శిక్షణ ఇచ్చారు. ఈక్రమంలో సచిన్ ఆసీస్ పిచ్‌లపై ఏవిధంగా బ్యాటింగ్ చేయాలో, దూసుకొచ్చే బంతులను ఎలా ఎదుర్కోవాలో.. అతనితో పూర్తిస్థాయిలో చర్చించాడు. గత రెండు రోజులు అకాడమీలోనే పృథ్వీ రబ్బరు బంతితో ప్రాక్టీస్ చేస్తూ గడిపాడు. అని అకాడమీ ప్రతినిధి పేర్కొన్నారు.

## అమరావతి క్రికెట్ కప్ ను ఆవిష్కరించిన సీఎం



విజయవాడ : జర్నలిస్టు స్పోర్ట్స్ లీగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16,17,18 తేదీలలో ఆంధ్రప్రదేశ్ అక్రిడేటెడ్ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని మూలపాడులో ఉన్న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ లు నిర్వహించ నున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని 13జిల్లాల నుంచి జర్నలిస్టు టీంలు ఈ పోటీలో తలపడుతున్నాయి. ఈ క్రికెట్ పోటీలకు సంబంధించిన అమరావతి కప్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలోని తన చాంబర్ లో ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు చలసాని రాజేంద్రప్రసాద్, కార్యదర్శి సుబ్బారావు, ట్రెజరీలు కోనేరు క్రాంతి, కేశంనేని పూర్ణచంద్రరావు, కార్తీక్ లు ముఖ్యమంత్రిని కలిశారు.

టోర్నీ విశేషాలు, మూలపాడు స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లు, జర్నలిస్టుల వసతి, సౌకర్యాల గురించి వివరించారు. సీఎం కూడా జర్నలిస్టుల టీంలు గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు, ఎప్పుడూ వార్తలతో బిజీగా ఉండే జర్నలిస్టులకు ఇటువంటి టోర్నీలు ఆటవిడుపుగా ఉంటాయని, అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు.

# పలు అనుమానాలకు తావిస్తున్న విద్యార్ధిని మృతి




*చోడవరం లో మైనర్ బాలికపై అత్యాచారం,హత్య ఘటన పై చోడవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నా.. ర్యాలీ లో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ ప్రెసిడెంట్ గుడివాడ అమర్నాథ్ గారు, అనకాపల్లిపార్లమెంట్ కోఆర్డినేటర్ వరుదు కల్యాణి గారు, చోడవరం అసెంబ్లీ కోఆర్డినేటర్ కరణం ధర్మాశ్రీ గారు, మరియు ముఖ్య నాయకులు ....బాధిత కుటుంబానికి పరామర్శ.. పార్టీ తరుపున 10,000 ఆర్థిక సాయం ఇవ్వటం జరిగింది.*

### అనారోగ్యంతో ఇంటర్ విద్యార్ధిని మృతి ...
### - హతురాలి స్నేహితురాలుగా గుర్తింపు ...

చోడవరం : చోడవరం మండలం అంకుపాలెం గోవిందమ్మ కోలనీకు చెందిన ఇంటర్ విద్యార్ధిని గేదాడ స్వాతి శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంభ సభ్యులు తెలియజేసారు. పట్టణంలో సంచలనం రేపిన ఈ నెల 6న మానభంగం ఆపై హత్యకు గురైన పిల్లల తిరుమల పద్మావతికు స్వాతి అత్యంత స్నేహితురాలు కావడంతో ఈమె మృతి పలు అనుమానాలకు తావిస్తోంది. హతురాలు పద్మావతితోబాటు స్వాతి కూడా చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకే గ్రూపులో ఇంటర్ చదువుతోంది. వీరిద్దరూ అత్యంత సన్నిహితంగా మెలగేవారని బోగట్టా. అత్యంత కిరాతకంగా చంపబడ్డ పద్మావతి హత్యా నేరం కేసులో ఆమె స్నేహితులను విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వాతి ఆకస్మిక మరణంపై గోవిందమ్మ కోలనీలో భిన్న కోణాలు వినిపిస్తున్నాయి. ఈ నెల 6 (మంగళవారం) రాత్రి పద్మావతిను ఇంటి నుండి ఆమెకు బాగా తెలిసిన వారు, అత్యంత సన్నిహితులు తీసుకెళ్లినట్లు బావిస్తున్నారు. ఏదైమైనా తమ కుమార్తె స్వాతి సుమారు 15 రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ, డెంగీ జ్వరంతో మృతి చెందినట్లు వారి తల్లి తండ్రులు వెంకటేశ్వరరావు, లక్ష్మి చెబుతున్నారు. దీనిపై స్థానిక పోలీసులు మరింత లోతుగా విచారణ జరిపితే అసలు ముద్దాయిలు బయిట పడతారని సి.పి.ఐ., ప్రజా సంఘాలు వారు తెలియజేస్తున్నారు.

**పట్టణంలో హత్య, అరాచకాలను అరికట్టాలి ...**
**- మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**

పట్టణంలో హత్య, అరాచకాలను అరికట్టాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపి నియోజకవర్గ సమన్వయ కర్త కరణం ధర్మశ్రీ డిమాండ్ చేస్తున్నారు. చోడవరంలో సంచలనం కలిగించిన ఇంటర్ విద్యార్థిని మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వైసీపి ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ వారు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ అధికార పార్టీ హత్యా రాజకీయాలకు అమాయకులు బలవుతున్నారన్నారు.

విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా వార్ని కఠినంగా శిక్షించాలని, పేట్రేగిపోతున్న నేరగాళ్లను కఠినంగా శిక్షించి, నేరాలను అదుపులోకి తీసుకురావాలన్నారు. అనంతరం అనకాపల్లి వైసీపి పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయ కర్త వరుదు కళ్యాణి మాట్లాడుతూ మహిళలపై నేరాల సంఖ్య పెరుగుతోందని, సైబర్ నేరాలు పెరుగుతున్నాయని తెలిపారు. నేరాలు మరింత అదుపు తప్పకముందే, దారి తప్పుతున్న యువతను మంచి మార్గంలో నడిపించవలసిన బాధ్యత తల్లితండ్రులది, పోలీసులదేనని తెలియజేసారు. నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీఐని డబ్బు అడిగే ప్రతిపాదనే లేదు

దిల్లీ: కేంద్రప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య నెలకొన్న వివాదంపై రోజుకో వార్త వినిపిస్తోంది. ఆర్‌బీఐ వద్ద ఉన్న నిల్వల నుంచి రూ. 3.6లక్షల కోట్ల వరకు తీసుకోవాలని కేంద్రం చూస్తోందని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను కేంద్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ కొట్టిపారేశారు. అలాంటి ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని వెల్లడించారు. ఈ మేరకు ట్విటర్ ద్వారా తెలిపారు. మీడియాలో తప్పుడు సమాచారంతో అనేక ఊహాగానాలు వస్తున్నాయి. ప్రభుత్వ ఆర్థిక లెక్కలు సరైన మార్గంలోనే ఉన్నాయి.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750







# నోబెల్ దంత ఆసుపత్రి ప్రారంభం

### - యువ వైద్యులకు ప్రోత్సాహం ఇస్తే మరిన్ని అద్భుతాలు - ఎం.పి. కంభంపాటి హరిబాబు



విశాఖపట్నం : స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందు తున్న విశాఖ నగరంలో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నోబెల్ డెంటల్ కేర్ దంతవైద్య ఆసుపత్రిని ఏర్పాటుచేయడం అభినంద నీయమని విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు అన్నారు. రామ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన నోబెల్ డెంటల్ కేర్ నూతన దంత వైద్య ఆసుపత్రిని హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ విశాఖ విద్య, రంగాలకు హబ్‌గా మారిందన్నారు. యువ వైద్యులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, కేంద్రం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. మారుతున్న ఆధునిక కాలానికి తగ్గట్లుగా దంతాలకు సంబంధించి కూడా ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. తక్కువ ధరకే వైద్య సేవలు అందుబాటులో ఉండటం వల్ల అనేకమంది ఆరోగ్యంపై దృష్టిసారిస్తున్నారన్నారు. భవిష్య త్తులో ఈ ఆసుపత్రి మరింతగా నగర ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన ఏ పి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, వి.జె.ఎఫ్. అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో నామమాత్రం ధరలకే వైద్య సేవలు అందించాలని యువ వైద్యులను కోరామన్నారు. జిల్లాలో జర్నలిస్టులు నూతన ఆసుపత్రిలో వైద్య సేవలు పొందవచ్చునన్నారు. ఇన్సూరెన్స్ సదుపాయం ఉన్న వారు దంత పరీక్షలు, సర్జరీలు చేయించుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. కార్డు లేని వారి కోసం నామ మాత్రం ధరతో సేవలు అందించాలని కోరడం జరిగిందన్నారు. కావున జర్నలిస్టులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నోబెల్ డెంటల్ కేర్ ఎండి గంట రాజేంద్రనాథ్, డైరెక్టర్ బత్తుల అనూష మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆసుపత్రిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. దంత సంరక్షణ కోసం తమ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంచా మన్నారు. సర్జరీల కోసం తమ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంచామన్నారు. సర్జరీల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించామన్నారు. నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్‌యార్డ్ యూనియన్ నాయకులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## చైనా ఓపెన్ క్వార్టర్స్‌లో సింధు ఔట్



పుజౌ(చైనా): భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు మరోసారి నిరాశ తప్పలేదు. టైటిల్ లక్ష్యంగా చైనా ఓపెన్ బరిలోకి దిగిన ఆమె క్వార్టర్స్‌లోనే ఇంటిముఖం పట్టింది. శుక్రవారం మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో చైనాకు చెందిన బింగ్జియావొతో జరిగిన పోరులో సింధు 17-21, 21-17, 15-21తో ఓటమిపాలై.. చైనా ఓపెన్ నుంచి నిష్క్రమించింది. ఈ ఏడాదిలో బింగ్జియావొ చేతిలో సింధు ఓడిపోవడం ఇది మూడోసారి. ఇంతకుముందు జూలైలో జరిగిన ఇండోనేషియా ఓపెన్‌లో, అక్టోబర్‌లో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ సింధు.. బింగ్జియావొ చేతిలో ఓడిపోయింది. అయితే తొలి గేమ్‌లో మంచి ఆరంభమే దొరికినా.. సింధు దానిని సరిగా వినియోగించుకోలేకపోయింది. తొలి గేమ్‌లో 8-3తో ఆధిక్యంలో ఉన్న సింధుపై.. క్రమంగా బింగ్జియావొ ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చింది. ఒక్కసారిగా సింధును ఒత్తిడిలోకి నెట్టేసి 21-17తో తొలి గేమ్ కైవసం చేసుకుంది. అనంతరం మొదలైన రెండో గేమ్‌లో సింధు తన దూకుడైన ఆటతో ప్రత్యర్థిపై ఆరంభం నుంచే ఆధిపత్యం సాధిస్తూ వచ్చింది. ఈ క్రమంలో విరామం సమయానికి 11-7తో ఆధిక్యాన్ని సాధించింది. తర్వాత కూడా అదే జోరు కొనసాగిస్తూ 21-17తో రెండో గేమ్‌ను సొంతం చేసుకుంది. బింగ్జియావొ వరుసగా మూడు సర్వీస్ పాయింట్లు సాధించి.. ఏకంగా 7-4తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అప్పటి నుంచి మ్యాచ్‌పై పట్టు సాధిస్తూ వచ్చిన బింగ్జియావొ 21-15తో మూడో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com